# నవభూమి హైదరాబాద్

06 జనవరి,2025 సోమవారం | పేజిలు:14

www.epaper.navabhoomi.in


# నేడు చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభం

- వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని నరేంద్ర మోదీ
- ప్రత్యక్ష వీక్షణకు ఏర్పాట్లు



**చర్లపల్లి-నవభూమి:** సర్వ హంగులతో స్టేట్ ఆఫ్ ఆర్ట్ టెక్నాలజీతో అధునాతనంగా నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ సోమవారం ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్‌గా ప్రారంభం కానుంది. సికింద్రా బాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్‌లపై ఒత్తిడి తగ్గించి, నగరంలో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు నాల్గో టెర్మినల్‌గా చర్లపల్లి రూపుదిద్దుకున్న విషయం తెలిసిందే. ఆరున్నరేళ్ల కాల వ్యవధిలో దాదాపు రూ.428 కోట్లతో నిర్మితమైన ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే శివారు ప్రాంతాలకు చెందిన ప్రయాణికులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుంది. కాగా, ప్రారంభోత్సవ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసార వీక్షణకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

ప్రారంభోత్సవ కార్యక్రమానికి రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర మంత్రులు మంత్రి జి.కిషన్ రెడ్డి, వి.సోమన్న, రవనీత్ సింగ్, బండి సంజయ్, గవర్నర్ విష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, తదితరులు హాజరవుతున్న ట్లు అధికారులు తెలిపారు. కాగా, జనవరి 7 నుంచి సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్-సికింద్రాబాద్ (12757-12758), గుంటూరు-సికింద్రాబాద్- గుంటూర్ ఎక్స్‌ప్రెస్ (17201-17202), సికింద్రాబాద్- సిర్పూర్ కాగజ్‌నగర్-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(17233-17234) రైళ్లకు చర్లపల్లిలో అదనపు స్టాపేజ్ ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. హైదరాబాద్ స్టేషన్ నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లి వచ్చే రైళ్లు (12603-12604) మార్చి 7 నుంచి,. గోరఖ్‌పూర్- సికింద్రాబాద్ వెళ్లి వచ్చే రైళ్లు (12589-12590) మార్చి 12 నుంచి చర్లపల్లి టెర్మినల్ నుంచే రాకపోకలు సాగిస్తాయని అధికారులు చెప్పారు.

**పలు ప్రాజెక్టుల ప్రారంభం, శంకుస్థాపన**

ప్రధాని మోదీ సోమవారం ఢిల్లీ నుంచి వర్చువల్‌గా పలు రైల్వే ప్రాజెక్టులకు ప్రారంభం, శంకుస్థాపన చేయనున్నారు. కొత్తగా జమ్మూ రైల్వే డివిజన్‌ను ప్రారంభిస్తారు. అనంతరం ఈస్ట్ కోస్ట్ రైల్వేకు చెందిన రాయగడ రైల్వే డివిజన్ భవనానికి శంకుస్థాపన చేస్తారు.

# ప్రపంచ దేశాలతో పోటీ పడాలి

## ప్రపంచ తెలుగుసమాఖ్య మహాసభల్లో సీఎం రేవంత్

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** తెలంగాణ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌కు పోటీ అని చాలామంది అంటుంటారని, కానీ.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కలిసి ప్రపంచ దేశాలతో పోటీపడేలా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆ దిశగా ఆలోచనా విధానంలో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ, తెలంగాణ పోటీ పడే కన్నా.. రెండు రాష్ట్రాలు కలిసి అభివృద్ధి పథం వైపు నడిస్తే కచ్చితంగా ప్రపంచంలోనే ఆదర్శవంతమైన రాష్ట్రాలుగా రాణిస్తాయని పేర్కొన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య ఏమైనా సమస్యలున్నా.. చర్చించుకుని పరిష్కరించుకుందామని అన్నారు. దేశాల మధ్య యుద్ధాలు తలెత్తినప్పుడు కూడా చర్చల ద్వారా పరిష్కారమైన సందర్భాలున్నాయని, రాష్ట్రాల మధ్య సమస్యలను పరిష్కరించుకోడానికి ఆ విధంగా ఆలోచన చేయలేమా! అని వ్యాఖ్యానించారు. ఆదివారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరిగిన ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల ముగింపు ఉత్సవానికి సీఎం రేవంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత నార్నే విజయలక్ష్మి సంపాదకత్వంలో వెలువడిన "తెలుగుదనం- తెలుగు ధనం" పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ప్రముఖ సినీనటులు జయప్రద, జయసుధ, మురళీమోహన్, సాయికుమార్, నిర్మాత అశ్వినీదత్ తదితరులను సత్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. దివంగత నేత నందమూరి తారకరామారావు చేతులమీదుగా 30 ఏళ్ల కిందట ప్రారంభమైన ఈ సంస్థ 12వ ద్వైవార్షికోత్సవంలో పాల్గొనడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. "ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారి జనాభా 18కోట్ల మంది పైచిలుకు అని ఒక అంచనా. అయినా జాతీయ రాజకీయాలపై తెలుగువాళ్లం ప్రభావం చూపలేకపోతున్నాం"అని రేవంత్ అన్నారు. గతంలో నీలం సంజీవరెడ్డి, పీవీ నర్సింహారావు, ఎన్టీ రామారావు జాతీయ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించారని, ఆ తర్వాత వెంకటస్వామి, జైపాల్‌రెడ్డి, వెంకయ్యనాయుడు ప్రభావం చూపించారని గుర్తు చేశారు. రెండు, మూడు తరాలకు మధ్య.. చంద్రబాబు, వైఎసఆర్ ప్రభావం చూపించినా.. ప్రస్తుతం జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర సన్నగిల్లిందన్నారు. అయితే ఐటీ, ఫార్మా రంగాల్లో తెలుగువారు ఎందరో అత్యున్నత స్థాయిల్లో రాణిస్తున్నారని తెలిపారు.

దేశంలో 35 శాతం ఔషధాలు (బల్క్ డ్రగ్స్) హైదరాబాద్‌లోని తెలుగువారి కంపెనీల నుంచి ఉత్పత్తి అవుతున్నాయని చెప్పడానికి సంతోషిస్తున్నానన్నారు.

# వ్యతిరేకతను అధిగమిస్తేనే విజయాలు

- నేను సంపాయించింది పవన్, రామ్‌చరణ్‌నే
- ఆప్తా గ్లోబల్ బిజినెస్' సదస్సులో చిరంజీవి
- ఏపీలో సరికొత్త పర్యాటక విధానం తెచ్చాం



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** తాను సంపాయించుకున్నది తన తమ్ముడు పవన్ కల్యాణ్, కుమారుడు రామ్‌చరణ్‌లనేనని అగ్ర నటుడు చిరంజీవి తెలిపారు. వ్యతిరేకతను అధిగమిస్తేనే విజయం దక్కుతుందని యువ పారిశ్రామిక వేత్తలకు ఆయన సూచించారు. గత మూడు రోజులుగా 'కనెక్ట్, కొలాబరేట్, క్రియేట్' ఇతివృత్తంతో హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరుగుతున్న అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్(ఆప్తా) పెట్టుబడిదారుల ప్రపంచ వ్యాపార సదస్సు(క్యాటలిస్ట్ గ్లోబల్ బిజినెస్ కాన్ఫరెన్స్) ముగింపు సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ.. ఎక్కడో అమెరికా నుంచి వచ్చి ఇక్కడ కార్యక్రమం చేయడానికి దమ్ము కావాలని, అందరి అనుమానాలను పటాపంచలు చేస్తూ ఆప్తా నిర్మాహకులు కార్యక్రమం నిర్వహించిన తీరు అభినందనీయమన్నారు. ఆప్తా సభ్యుల లక్ష్యం నెరవేరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తన పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తన చిన్నతనంలో క్రీడాకారుడు కావాలనే లక్ష్యం పెట్టుకున్నానని తెలిపారు. "చదువుకునే సమయంలోనే కాలేజీలో అనుకోకుండా 'రాజీనామా' అనే డ్రామా చేశాను. అది బెస్ట్ యాక్టర్ అవార్డు తెచ్చింది. ఆ తరువాత నటనపై ఆసక్తి కలిగి ఫిలిం ఇనిస్టిట్యూట్‌లో చేరా. ఫొటోలు తీసుకుని ఏ ఆఫీసకూ వెళ్లలేదు. ఫిలిం ఇనిస్టిట్యూట్ నుంచే నాకు అవకాశాలు వచ్చాయి" అని వివరించారు.

**సద్వినియోగం చేసుకోండి: కందుల దుర్గేశ్**

ఏపీలో వినూత్న పర్యాటక విధానాన్ని తెచ్చామని.. దీనిని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ సూచించారు. 'ఆప్తా' సదస్సు చివరిరోజు 'అన్‌లాకింగ్ గ్రోత్ అండ్ కల్చరల్ హెరిటేజ్ త్రూ టూరిజం అండ్ హాస్పిటాలిటీ' అనే అంశంపై చర్చలో మంత్రి దుర్గేశ్ మాట్లాడారు. రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం తీసుకువచ్చిన విధానాలు, అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. ఏపీలో పర్యాటక పరంగా అపార అవకాశాలున్నాయని చెప్పారు. తీర ప్రాంతంలో బీచ్, రిసార్ట్ టూరిజంతో పాటు టెంపుల్, ఎకో, ఎడ్వెంచర్, సాహిత్య టూరిజం ఇలా ఎన్నో అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అయితే మంత్రి పలు విధానాలు గురించి వివరిస్తుండగా, కార్యక్రమ నిర్వాహకులు ప్రసంగాన్ని త్వరగా ముగించాలని కోరడంతో చిన్నబుచ్చుకున్నారు. తనకు ముందుగానే కార్యక్రమ పూర్వాపరాలు చెప్పి ఉంటే త్వరగా ముగించేవాడినన్నారు. అనంతరం వేదిక దిగి వెళ్లిపోయారు. నిర్వాహకులు ఆయనకు సర్ది చెప్పడానికి ప్రయత్నించినా, ఆయన ప్రాంగణం నుంచి వడివడిగా వెళ్లిపోయారు. లక్ష్మీనారాయణ కూడా మంత్రితో వ్యవహరించిన తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు.

# మినర్వా హెూటల్‌లో అగ్ని ప్రమాదం

**హిమాయత్‌నగర్-నవభూమి:** ప్రమాదవశాత్తు ఓ హెూటల్‌లో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ సంఘటన నారాయణగూడ పోలీ స్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. స్థానికులు, డీఎస్పై వెంకటేశ్ వివరాల ప్రకారం.. హిమాయత్‌నగర్ ప్రధాన రహదారిలో ఉన్న మినర్వా హెూటల్‌లో ఆదివారం రాత్రి ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. హెూ టల్‌లోని కిచెన్‌లో దట్టమైన పొగలు వచ్చి మంటలు వ్యాపించాయి. దీంతో హెూటల్ సిబ్బంది అప్రమత్తమై పోలీసులకు సమాచారం అందించగా..వారు అగ్ని మాపక సిబ్బందిని పిలిపించారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

## రవీంద్రాభారతిలో సావిత్రి బాయి పూలే 194వ జయంతి సందర్భంగా అంతర్జాతీయ ఐకాన్-2025 అవార్డుల ప్రదానోత్సవం



**ఖైరతాబాద్, జనవరి 05 (నవభూమి ప్రతినిధి)**-సావిత్రీబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రథమ భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఉత్సవం రవీంద్రా భారతిలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సావిత్రి బాయి పూలే అంతర్జాతీయ ఐకాన్-2025 అవార్డుల ప్రదానోత్సవం.జరిగింది. బెస్ట్ పర్ఫార్మెన్స్ మరియు అవార్డు ఇన్నర్స్ గ్రహీతలు, పోగుల చైతన్య ,శివలీల, సుధాకర్, జి జయరాజు, థామస్ రామ్,గురువు కాహరిశ్రీ నృత్య నికేతన్, జయరాజు, జె లిన్, ఎస్ కీర్తి సివిల్ సైన్స్, పి అవంతిక,రాఘవ,జాక్ వేర్చిట్ దర్శిన్, ఈ సందర్భంగా అవార్డు విన్నర్లు మట్లాడుతూ సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఉత్సవం సందర్భంగా అవార్డు తీసుకోవటం చాలా సంతోషం గా ఉందని తెలిపారు. కార్యక్రమలో పాల్గొన్నా ప్రముఖ వక్తలు అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు. తదితరులు పాల్గొని ప్రసంగించారు.
ప్రదానోత్సవం

## ఫ్లై డాన్స్ స్టూడియోను ప్రారంభించిన ఎమ్మెల్యే కెపి. వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - జనవరి 5:(నవభూమి ప్రతినిధి)**జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామం నందు బిఆర్ఎస్ నాయకులు నదీమ్ రాయ్ ఆహ్వానం మేరకు కొరియోగ్రాఫర్ గణేష్ కార్తికేయన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్లై డాన్స్ స్టూడియో"ను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సినీ యాక్టర్ ఆనంద్గారితోకలిసిప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ. పిల్లలను విద్యలోనే కాకుండా సాహిత్య కళల నందు ప్రోత్సహించి నట్లయితే వారిలో ఆత్మవిశ్వాసం పెరిగి ఉన్నతస్థాయికి చేరుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిద్ధి రాములు, ఆటో బలరాం, విజయ్ హరీష్, గోపి, అమర్ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్స్ మెయిన్స్‌కు అయిన అభ్యర్థులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, జనవరి 5, నవభూమి ప్రతినిధి.** సింగరేణిని దేశవ్యాప్తంగా విస్తరిస్తాం ి విల్స్ ఇంటర్వ్యూకు ఎంపికైన వారికి ఆర్థిక సాయం అందించడం గర్వకారణం.. ఇంటర్వ్యూ సమయంలో ఢిల్లీలో వసతి కల్పిస్తాం గత పాలకులు సింగరేణిని వ్యక్తిగత, రాజకీయ అవసరాలకు వాడుకున్నారు... మేము సింగరేణిని ప్రపంచంలోనే నేటి సంస్థగా నిలబెట్టాలనుకుంటున్నాం కార్మికుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రమాదంలో చనిపోయిన కార్మిక కుటుంబానికి కోటి రూపాయలకు పైగా ఉచిత ప్రమాద బీమా అందిస్తున్నాం సింగరేణిలో నిరుపయోగంగా ఉన్న ప్రాంతాల్లో సోలార్, పంపు స్టోరేజ్ ద్వారా గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తాం ప్రపంచవ్యాప్తంగా కాలుష్య రహితంగా విద్యుత్ ఉత్పత్తికి గ్రీన్ పవర్ వైపు వెళ్తున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో బొగ్గుపై ఆధారపడే పరిస్థితి తగ్గి ఆ గనులు మూతపడే పరిస్థితి ఏర్పడే




అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ముందుచూపుతో సింగరేణిని మైనింగ్ రంగాల్లో దేశవ్యాప్తంగా విస్తరించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.

# చెరువులకు పునరుజ్జీవనంచేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే

■ **ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్ - జనవరి 5:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్ లో 40 లక్షల రూపాయలతో చేపట్టిన అల్లం చెరువు సుందరీకరణ పనులను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత పాలకుల హయాంలో అడుగడుగునా వివ కృక్షకు గురైన తెలంగాణ రైతాంగాన్ని ఆదుకునేందుకు మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడికతీతను చేపట్టి తెలంగాణ రాష్ట్రంలోని చెరువులను పునరుజ్జీవనం అందించిన ఘనత టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ గారికే దక్కుతుందన్నారు. మిషన్ కాకతీయ లో భాగంగానే అల్లం చెరువును సుందరీకరణ చేపట్టామని, నేటి యాంత్రిక జీవనంలో గజిబిజీగా గడిపే సమీప కాలనీవాసులకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించేందుకు ఈ చెరువునుసుందరీకరణ చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, వార్డు సభ్యురాలు పద్మ, కాలే నాగేష్, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, అనిల్, కాలే గణేష్, బాల మల్లేష్, విజయ్ హరీష్, పులి మహేష్, సమీప కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.










# సాయి సంకల్ప్ కాలనీలో మౌలిక వసతులు కల్పించండి

■ **ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేసిన కాలనీవాసులు**

**కుత్బుల్లాపూర్ - జనవరి 5:(నవభూమి ప్రతినిధి)**దుండిగల్ మున్సిపాలిటీ పరిధి రెండవ వార్డులోని సాయి సంకల్ప్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కౌన్సిలర్ గోపాల్ రెడ్డి గారితో కలిసి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి సాయి సంకల్ప్ కాలనీలోని రోడ్డు నెంబర్ 6,7,8 వీధులల్లో నిలిచిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులతో పాటు రోడ్ నెంబర్ 4 లో రోడ్డు మంజూరు అయినా ఇంకా పనిలో చేపట్టడం లేదని, అదేవిధంగా వీధి దీపాలు లేకపోవడంతో దొంగల బెడద తీవ్రంగా ఉందని గతంలో కాలనీలో కొన్ని కుటుంబాలు మాత్రమే ఉండేవని, 140 కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పెద్ద వాటర్ ట్యాంకును నిర్మించి నీటి సమస్యను తగ్గించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ.గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్ని డివిజన్లు, మున్సిపాలిటీలలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరచామని,



రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధారా మహేష్, రాజు గౌడ్, చిరంజీవి, నాగులూరు ప్రవీణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు, జిల్లా అధ్యక్షులుగా రామ నర్సింహారావు

**కల్లూరు, నవభూమి, జనవరి 5:** మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులుగా, కల్లూరుకు చెందిన ప్రముఖ న్యాయవాది, పెద్ద బోయిన రామ నరసింహారావు ఇటీవల ఖమ్మంలో జరిగిన సమావేశంలో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కల్లూరుకు చెందిన మున్నూరుకాపు నేతలు, రామ నరసింహారావును ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మున్నూరు కాపు అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కల్లూరులో మున్నూరు కాపు సంఘాన్ని ఏర్పాటు చేసి, పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తామని అన్నారు. అనంతరం మున్నూరు కాపు నేతలు లక్కినేని రమేష్, యాసా శ్రీకాంత్, బయ్యారపు నరేందర్, పసుపులేటి శ్రీనివాసరావు, పొన్నూరి వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ మున్నూరు కాపు అభివృద్ధికి అందరూ సహకరించాలని, తద్వారా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ, ముందుకు తీసుకువెళ్దామని సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నూరుకాపు నేతలు పాల్గొన్నారు.

## రీచ్ హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ - జనవరి 5:(నవ భూమి ప్రతినిధి)**నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి హిల్ కౌంటి సమీపంలో డాక్టర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన రీచ్ హాస్పిటల్" ను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. హాస్పిటల్స్ మానవసేవయే మాధవ సేవ గా నిరుపేదలకు వైద్య సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు గాజుల సుజాత, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## భావితరాల భవిష్యత్తు బడిలో ఉంది: కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ - జనవరి 5:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం పరిధిలోని గాజులరామరాం ఆదర్శనగర్ హాల్ కాలనీ ఐ స్కూల్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ , కంటెస్టెంట్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. స్వామి వివేకానంద చెప్పినట్టు ప్రపంచంలోనే అత్యంత పదునైన ఆయుధం విద్య కాబట్టి ఈనాటి విద్యార్థులే రేపటి యువతరంగాలుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ సాయి వంశీ గౌడ్ హెడ్మాస్టర్ జి.భావన మరియు యువ నాయకులు బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, గౌరీ, దయాకర్, కృష్ణ, బాబు, శ్రీకాంత్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, గోపాల్, ఆంజనేయులు, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు...

## మృతుడి కుటుంబానికి బియ్యం వితరణ

**గార్ల, నవభూమి, జనవరి 5:** గార్ల మండలం పుల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని బొర్రసక్రు తండాలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నునావత్ సీత్యా కుటుంబానికి గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ యువ సంఘం సభ్యులు ఆదివారం యాభై కిలోల బియ్యాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పుల్లూరు గ్రామపంచాయతీ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ బానోతు సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగ్యా,ఈర, బాబురావు, సక్రు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దితాం

■ **ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**





**కుత్బుల్లాపూర్ -జనవరి 5:(నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన గాజులరామారం డివిజన్ వీనస్ రాక్స్, 129 సూరారం డివిజన్ విశ్వకర్మ కాలనీ, 132 జీడిమెట్ల డివిజన్ బిహెచ్ఈఎల్ విస్టా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి ఆయా కాలనీలలో సీసీ రోడ్డు పనులపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... గత పదేళ్ల కాలంలో దాదాపు 6000 కోట్ల రూపాయల నిధులతో కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో కూడా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇంకా ఏమైనా అభివృద్ధి పనులు మిగిలిపోయి ఉంటే అభివృద్ధి పనులు పూర్తిచేసి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో వీనస్ రాక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విసి.వేమారెడ్డి, జనరల్ సెక్రెటరీ మురళీధర్ రెడ్డి, ట్రెజరర్ అరవింద్, విశ్వకర్మ కాలనీ వాసులు, బిహెచ్ఎల్ విస్టా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మంజునాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, కోశాధికారి బి.అమరేందర్, ఆయా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర నగర్ కాలనీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - జనవరి 5:(నవభూమి ప్రతినిధి)**కుత్బుల్లాపూర్ డివిజన్ వెంకటేశ్వర నగర్ నందు జరిగిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ. గత పదేళ్ల కాలంలో వెంకటేశ్వర నగర్ అభివృద్ధికి అనేక నిధులను వెచ్చించి అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో కూడా కాలనీని మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కెఎం. గౌరీష్, సత్ జ్ఞాన్ స్కూల్ చైర్మన్ లయన్ మల్లేశం, వెంకటేశ్వర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.వి.మధుకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మనోహర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, మహేష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ భగవాన్ రెడ్డి, రమణ మూర్తి, కోశాధికారి జ్ఞానేశ్వర్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ జగదీశ్వరరావు, పుండరీకం, ఆర్గనైజింగ్ సెక్రటరీ భానుచందర్, ప్రేమ్ దీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కెపి వివేకానంద్ చేతులమీదుగా జగద్గిరిగుట్ట వీరశైవ లింగాయత్ సమాజ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ





**కుత్బుల్లాపూర్- జనవరి 5:(నవభూమి ప్రతినిధి)**జగద్గిరిగుట్ట డివిజన్ లో నిర్వహించిన వీరశైవ లింగాయత్ జగద్గిరిగుట్ట విభాగం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. నూతన సంవత్సర క్యాలెండర్ రూపొందించిన వీరశైవ లింగాయత్ సమాజ్ సభ్యులకు నా శుభాకాంక్షలు. గత సంవత్సరం జరిగిన ఎన్నికల్లో నా వెంట ఉంటూ నా గెలుపులో కీలకంగా వ్యవహరించిన వీరశైవ లింగాయత్ సమాజానికి నేను ఎల్లవేళలా రుణపడి ఉంటానని, వీరశైవ లింగాయత్ సమాజాభివృద్ధిలో నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, జగద్గిరిగుట్ట శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు నరసింహ ముదిరాజ్, బస్వేశ్వర్, వీరశైవ లింగాయత్ సమాజ్ అధ్యక్షులు మల్లికార్జున్, గౌరవాధ్యక్షులు డిడిగె శంకర్, సలహాదారులు బోడపల్లి వీరశెట్టి, నాగేంద్రప్ప, రాములు, సంగమేష్, సంగమేశ్వర్, ఉపాధ్యక్షులు బస్వరాజ్, రాచన్న, ప్రధాన కార్యదర్శి ఎమ్మాడి వీరేశం, సుధాకర్, సంగ్రామ్, వీరన్న, మల్లేష్, కోశాధికారి గాండ్ల విజయకుమార్, బొల్లి శాంతయ్య మరియు సమాజ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణ కరాటే ఎంతో అవసరం




**కుత్బుల్లాపూర్ - జనవరి 5:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ వాసులు శ్రీనివాస్, మహబూబ్, శంకర్ మాస్టర్స్ గార్ల అద్వార్యంలో నిర్వహించిన అల్ ఇండియా మోడోతోవ నేషనల్ లెవెల్ కుంగ్ ఫు కరాటే పోటీలలో పాల్గొన నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ స్వీయ రక్షణకు, ఆత్మ రక్షణకు కరాటే అవసరమన్నారు. 130 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమన్నా గారి శ్రీధర్ రెడ్డి, హరికిరణ్, కరణ్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, పాద్మ రావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ స్పీకర్ మధుసూదనాచారిని కలిసిన కౌలే జగన్నాథం చారి



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి**-అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాథం గారి ఆధ్వర్యంలో ద్వితీయ వార్షికోత్సవ సభ విజయవంతం కావడంతో ఈరోజు ఆదివారం తెలంగాణ ముద్దుబిడ్డ, మాజీ స్పీకర్ ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతున్న సిరికొండ మధుసూదనాచారి నివాసం లో కలిసి శాలువాతో సత్కరించి మెమొంటో ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ పైన, ఉప్పల్ బగాయతు పైన చర్చించడం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందించి మీరు చేసే కార్యక్రమాలు చాలా బాగున్నాయి అని ఇంకా ఉధృతంగా చేయాలని సలహా సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొనిన రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి గౌరవ మహిళా అధ్యక్షురాలు పట్నాల సావిత్రి మహిళా ఉపాధ్యక్షురాలు అశ్విని ,మహిళా కార్యదర్శి జయశ్రీ ప్రచార కార్యదర్శి కొల్లోజు సురేష్ చారి తదితరులు పాల్గొన్నారు

# సిఎస్ యుటిఎఫ్ కుత్బుల్లాపూర్ 2025 క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




**కుత్బుల్లాపూర్ - జనవరి 5:(నవభూమి ప్రతినిధి)**లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద టిప్స్ యుటిఎఫ్ కుత్బుల్లాపూర్ మండల శాఖ సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరం టీఎస్ యుటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరింప చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కె జయ సింహా రెడ్డి సీనియర్ నాయకులు,జీహెచ్ఎంపి రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి మహిపాల్ రెడ్డి, కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షుడు ఎస్.పురుషోత్తం, మండల ప్రధాన కార్యదర్శి కె కుమారస్వామి, మండల ఎఫ్ డ్లు ఎఫ్ కన్వీనర్ ఎం.సంతోష్, స్టడీ సర్కిల్ కన్వీనర్ జి.సింహాచలం, దుందిగల్ మండల్ కోశాధికారి నారాయణరావు, దుండిగల్ ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ శ్రీరామ్ చంద్రుడు, మండల బాధ్యులు కృపాకర్, మాధవ్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, రమణమూర్తి పాల్గొన్నారు.

# గాంధీ భవన్‌లో రైతు భరోసా సంబరాలు

- తెలంగాణలో రైతు భరోసా అమలుపై హర్షం వ్యక్తం చేస్తూ గాంధీ భవన్‌లో ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆధ్వర్యంలో సంబరాలు











**ఖైరతాబాద్ ,జనవరి 05 (నవభూమి ప్రతినిధి),**-గాంధీ భవన్ లో రైతు భరోసా సంబరాలుతెలంగాణలో రైతు భరోసా అమలు పై హర్షం వ్యక్తం చేస్తూ గాంధీ భవన్ లో ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, రైతును రాజును చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా వ్యవసాయ భూమి లేని రైతు కూలీలకు 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం' కింద ఏడాదికి 12 వేల రూపాయలు ఇస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని చైర్మన్ మెట్టు సాయికుమార్ పేర్కొన్నారు.

# రైతు భరోసా పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం మోసం:కేటీఆర్




**హైదరాబాద్, జనవరి 5, నవభూమి ప్రతినిధి.**-కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం, దగా, నయవంచన అని మరోసారి రుజువయింది. రాజ్యంగం అమలులోకి వచ్చిన 75 ఎండ్ల సంబరాల సందర్భంగా..దశాబ్దాలుగా కాంగ్రెస్ చేతిలో మోసపోతున్నది రైతన్నలే అనే సందేశాన్ని ఇసూ ప్రభుత్వం 15 వేలు ఇస్తామని చెప్పి 12 వేలే అంటు సవాలక్ష కండీషన్లు పెట్టి జనవరి 26న రైతు భరోసా మోసానికి అధికారికంగా తెరలేపున్నది రేవంత్ ప్రభుత్వం ఎకరానికి 15 వేలు ఇస్తామని 12 వేలకు కుదించడం రైతులను నిలువునా వంచించడమే తెలంగాణ రైతాంగం ఈ ద్రోహాన్ని క్షమించరు. నమ్మి ఓటేసిన పాపానికి పచ్చి మోసానికి పాల్పడ్డ ఈ కాంగ్రెస్ ను రైతన్నలు పాతరేస్తారు. మోసం అనే పదం చిన్నదైపోతది. దగా, నయవంచన పదాలు కూడా సరిపోవు.. కాంగ్రెస్ రైతాంగానికి చేసిన ఈ ద్రోహం.. తెలంగాణ చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిలిపోతది.. కపట నాటకాలకు, నోరు తెరిస్తే అబద్ధాలకు, బూటకపు వాగ్దానాలకు కేరాఫ్ కాంగ్రెస్/రేవంత్ అని రైతాంగానికి అర్థమైపోయింది.. తెలంగాణ చరిత్రలో రేవంత్ రైతుద్రోహిగా మిగిలిపోతాడు డిక్లరేషన్ కాదు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చే గ్యారెంటీ అని రాహుల్ గాంధీ అన్నారు రైతు భరోసా 12 వేలకు కుదించి సంబరాలు చేయాలని కాంగ్రెస్ అంటోంది%ా%ఎందుకు సంబరాలు చేయాలి రైతన్నలకు 15000 ఇస్తామని చెప్పి కోతలు పెట్టినందుకా ఎన్నికల్లో ఓట్ల కోసం మాయమాటలు చెప్పి మోసం చేసినందుకు పాలాభిషేకాలు చేయాలా కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలి-ాంగ్రెస్ అబద్దాలకు డిక్షనరీలో కొత్త పదాలు కనిపెట్టాలి రైతు రుణమాఫీ,రైతు బంధుకు లక్ష కోట్లు కేసీఆర్ ఖర్చు పెట్టారు కేసీఆర్ రైతుబందుగా నిలిచారు...రేవంత్ రెడ్డి రాబందుగా మిగులుతారు రాహుల్ గాంధీ ఎక్కడ ఉన్నారు తెలంగాణకు వచ్చే దమ్ము ఉందా ఎన్నికల ప్రచారంలో డిసెంబర్ 3 కు ముందు తీసుకుంటే 10 వేలు, తరువాత 15 వేలు అన్న కాంగ్రెస్ నేతల మాటలు ఎక్కడ పోయాయి గతంలో ఇచ్చిన పదివేలనే బిచ్చం అన్న రేవంత్.. మరి నువ్వు పెంచిన వెయ్యి రూపాయలు ఏంటి.. ముష్టి వేస్తున్నావా.. ఓడ దాటే దాక ఓడ మల్లన్న.. ఓడ దాటాక బోడి మల్లన్న.. ఇదే కాంగ్రెస్ తీరు... రేవంత్ నుంచి రాహుల్ దాకా రైతులకు చెప్పిందేంటి.. చేసిందేంటి.. ఇచ్చిన మాట తప్పడమే ఇందిరమ్మ రాజ్యమా.. రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలె..రేవంత్ రైతాంగానికి తీరని ద్రోహం చేసినందుకు తెలంగాణ ప్రజాక్షేత్రంలో ముక్కు నేలకు రాయాలె.. నమ్మించి నయవంచన చేసినందుకు రాహుల్ గాంధీ 70 లక్షల మంది రైతులకు క్షమాపణలు చెప్పాలె. మ్యానిఫెస్టోలో రైతులకిచ్చిన ప్రధాన హామీని నిలబెట్టుకోనందుకు ముఖ్యమంత్రి ముందుగా రాష్ట్ర రైతాంగం ముందు




లెంపలేసుకోవాలి. కాంగ్రెస్ నాయకులు రైతుభరోసాపై మాట మార్చినందుకు ప్రజాక్షేత్రంలో ముక్కు నేలకు రాయాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉద్యోగుల పరిస్థితులు బాగుండేదని రేవంత్ రెడ్డి అన్నారు సీఎం పదవిలో కూర్చొని రేవంత్ రెడ్డి తెలంగాణను కించపరిచారు దేశంలో అత్యధిక జీతాలు ఇచ్చిన తెలంగాణ రాష్ట్రం గురించి రేవంత్ అవమానకరంగా మాట్లాడాం ేశంలో ఎక్కడా లేని విధంగా ఉద్యోగులకు పిఆర్సీ,డీఏ ఇచ్చింది బిఆర్ఎస్ కాదా ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తెలంగాణలోనే ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి దిగజారింది అని రేవంత్ మాట్లాడడం వారిని అవమానపరచడవే కాలేశ్వరం, మిషన్ భగీరథ వంటి అనేక గొప్ప కార్యక్రమాలను ఎంతో కృషితో పూర్తి చేసిన ప్రభుత్వ ఉద్యోగుల స్థితిగతులపైన రేవంత్ రెడ్డి అబద్ధాలు మాట్లాడారు రాష్ట్రం దివాళా తీసిందని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం కాదు కాంగ్రెస్ నేతల మానసిక పరిస్థితి బాగలేదు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నాశనం చేసింది రేవంత్ రెడ్డినే మూర?ంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అతలాకుతలమైంది రాష్ట్రానికి ఆర్థిక ఇంజన్ గా ఉన్న హైదరాబాదులో హైడ్రా,మూసీతో రియల్ ఎస్టేట్ పడిపోయింది సంవత్సరంలో లక్షా 38 వేల కోట్ల అప్పు చేశారు కేసీఆర్ అప్పు చేస్తే ప్రజలకు పంచారు పైసలు ఢిల్లీకి మూటలు పంపుతున్నారా దివాలా తీసింది తెలంగాణ రాష్ట్రం కాదు దివాళా తీసింది రేవంత్ రెడ్డి మెదడు 5,943కోట్ల రెవిన్యూ మిగులుతో రాష్ట్రాన్ని అప్పగించాము రేవంత్ రెడ్డి నోటికి వచ్చినట్లు అబద్ధం మాట్లాడుతున్నారు రైతు భరోసా ఎందుకు ఇవ్వరో రేవంత్ రెడ్డి చెప్పాలి. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ నిలదీయాలి రేపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలు,మండల కేంద్రాలు,నియోజకవర్గ కేంద్రాల్లో రైతులకు మద్దతుగా నిరసనలు తెలుపుతాము హార్టికల్చర్ రైతులకు రైతు భరోసా ఇస్తారా ఇవ్వరా అనే దానిపై క్లారిటీ లేదు ఉద్యోగులకు భూమితో సంబంధం లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో గండం దాటేందుకు రైతు భరోసాపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది రైతు బంధు పథకం ఉండాలా వద్దా అనేది రైతులు నిర్ణయం తీసుకోవాలి గ్రామాల్లో కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకోండి

## విజేతలకు బహుమతులు అందజేత

**కుత్బుల్లాపూర్- జనవరి 5:(నవభూమి ప్రతినిధి)**-నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల గ్రామం లో నిర్వహిస్తున్న హనుమాన్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి ఫైనల్స్ లో గెలిపొందిన వారికి రన్నర్స్ కి బహుమతులు అందజేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమంలోబాలప్ప,ఎశ్వంత్,చక్రి,వేముల రమేష్,మహేష్,శివ తదితరులు పాల్గొన్నారు.










## ప్రగతి నగర్‌లో సేవ్ ఫార్మసీ సర్జికల్ ప్రారంభించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ - జనవరి 5:( నవభూమి ప్రతినిధి)**నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ అంబీర్ చెరువు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సేవ్ ఫార్మసీ సర్జికల్" ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజు యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, గాజుల సుజాత, టిఆర్ఎస్ పార్టీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరెడ్డి, మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, నాయకులు స్వామి, జస్వంత్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.





# రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ

### ■ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

**రంగారెడ్డి నవభూమి ప్రతినిధి**-చంపపేట్ రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం సామ సరస్వతి గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించినారు సభా అధ్యక్షత నిర్వహించినారు తాడేపల్లి వెంకటేశం గుప్తా ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు నూతనంగా ఎన్నికైనటువంటి గందే సురేష్ గుప్తా అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా, బిల్లా కంటి, కిరణ్ కుమార్ గుప్తా, కోశాధికారిగా, వనపర్తి బద్రీనాథ్ గుప్తా, ఎన్నిక కావడం జరిగింది. అధ్యక్షులు ఈ సందర్భంగా మాట్లాడుతూ అధ్యక్షతగా నన్ను నియమించినందుకు చాలా సంతోషంగా ఉంది ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ ఏ కార్యక్రమాలకు పిలిపించిన మనసా వాచా కర్మణా ప్రతి పనిని నియమ నిబద్ధత తో చేస్తానని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి



నారాయణరెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అంటేనే సమాజంలో అభివృద్ధికి మారుపేరని అన్నారు ఆర్యవైశ్యులు వ్యాపార రంగంలో ఎంతో ముందుకు రాణిస్తున్నారని వారు కూడా రాజకీయాలలో ముందు ఉండాలని వారిని కూడా తగిన చట్టసభలలో ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గుప్తా వివిధ వ్యాపారవేత్తలు రాజకీయ నాయకులు సంఘసంస్కర్తలు తదితరులు పాల్గొన్నారు

# రేణకా ఎల్లమ్మ సాక్షిగా దత్తత హామీ మరిచిన ఎమ్మెల్యే వివేక్: ఆకుల సతీష్

### ■ దొంగా హామీలతో గెలిచిన ఎమ్మెల్యే వివేక్

### ■ అభివృద్ధి మారిస్తే,ప్రజలు నుంచి ప్రతిఘటన తప్పదు :ఆకులు సతీష్

**కుత్బుల్లాపూర్- జనవరి 5:(నవభూమి ప్రతినిధి)**అసెంబ్లీ పరిధిలో గాజుల రామారా%శీ% డివిజన్, కైసర్ నగర్ గ్రామంలో దాదాపు 1,000 వరకు నిరుపేదలు నివాసముండే 100 వరకు కాలనీ రోడ్ల మరమ్మతులు ,నూతన రోడ్డు డ్రైనేజ్ మరమ్మత్తులు, నూతన డ్రైనేజ్ లైన్, త్రాగునీరు పైప్ లైన్ ఏర్పాటు రోజు విడిచి రోజు తాగునీరు సరఫరా, విద్యుత్ లైన్ స్తంభాల ఏర్పాటు, వైకుంఠధామం నందు కనీస వసతులు, పరిశుభ్రత వంటి మౌలిక వసతులు కల్పిస్తానని, కైసర్ నగర్ ని దత్తత తీసుకుంటానని టిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఎమ్మెల్యే ఎన్నికల్లో రేణుక ఎల్లమ్మ గుళ్లో ప్రజలతో హామీ ఇచ్చి గెలిచినా కూడా మర్చిపోవడంపై నిలదీస్తూ ప్రజల తరఫున ఆకుల సతీష్ ఇతర బిజెపి నాయకులు కలిసి కైసర్ నగర్ నందు క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు పరిశీలించడం కాకుండా, రోడ్లు మంచినీరు విద్యుత్ సమస్యలపై ప్రజల కష్టాలను స్వయంగా వారితో మాట్లాడి తెలుసుకోవడం కాకుండా ఎమ్మెల్యే వివేకానంద హామీలు ఇచ్చి ఎన్నికల్లో గట్టెక్కినంక మర్చిపోయిన



దొంగ మాటలతో ప్రజలను వంచించి మూడోసారి గెలిచిన టిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద గెలిచి సంవత్సరమైన దత్తత హామీ మర్చిపోవడంపై తక్షణమే ప్రజల క్షమాపణలు చెప్పి, కైసర్ నగర్ కి సొంత నిధులతో నైనా ఎమ్మెల్యే మరమ్మతులు నూతన పనులు చేయాలని లేనియెడల ఎమ్మెల్యేను ఎక్కడికి ఎక్కడ నిలదీస్తామని హెచ్చరించడమే కాకుండా కైసర్ నగర్ నందు ప్రజా సమస్యలను పరిష్కరించడానికి జిహెచ్ఎంసి అధికారుల దృష్టికి సోమవారం ప్రజావాణి కి తీసుకెళ్లడం కాకుండా పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జయశంకర్ గౌడ్ ,చందు, అరుణ్ రావు, ముఖేష్, మురళి, పాండు, మోహన్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు



















# సంక్రాంతి ముగ్గుల పోటీలో బహుమతులు అందజేసిన బిజెపి నాయకులు భరత్ సింహ్మారెడ్డి

**కుత్బుల్లాపూర్- జనవరి 5: (నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి ఎం.ఎన్ రెడ్డి నగర్ ఫేస్-1 లో కాలనీ వాసులు నిర్వహిస్తున్న సంక్రాంతి ముగ్గుల పోటీ క్రాయక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి ముగ్గుల పోటిల్లో పాల్గొన్న వారికి బహుమతులు అందజేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం ఎం.ఎన్ రెడ్డి కాలనీ ఫేస్-1 అధ్యక్షుడు సంపత్ గౌడ్,వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు నర్సింహా రెడ్డి,జనరల్ సెక్రటరీ పరమేశ్వర్ గౌడ్,వెంకటేశ్వర కాలనీ జనరల్ సెక్రటరీ చక్రవర్తి,క్యాషియర్కరుణాకర్రెడ్డి,ఉపాధ్యక్షులు విజయ్,ప్రతాప్ రెడ్డి,బిక్షపతి గౌడ్, బాపిరెడ్డి,బాల్రెడ్డి,జె. శివకృష్ణ,రమేష్,నారాయణ,రామాంజనేయులు,మునేశ్వర్,ప్రసాద్వర్మ,రామారావు,రమేష్,ప్రసాద్ శర్మ,ఎశ్వంత్,శంకర్, నగేష్,రవి ముదిరాజ్, వీరాస్వామి,రాజు,శివ రామ కృష్ణ, మాలాద్రి మరియు కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.













# శ్రీ పీతాంబరీదేవి గోశాల వద్ద ఏర్పాటు చేసినా మహా కుంభమేళ

■ మహా యజ్ఞంలో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి





**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి**-హయత్ నగర్ కు అనుకోని కుంట్లూర్ లో ఉన్నటువంటి శ్రీ పీతాంబరీదేవి గోశాల వద్ద ఈ నెల 13నుండి ఉత్తర్ ప్రదేశ్ ప్రయాగ్ రాజ్ వద్ద 12సంవత్సరాలకు ఒకసారి జరగనున్న మహా కుంభ మేళా సందర్భంగా ఏర్పాటు చేసినా మహా యజ్ఞం లో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 13 జనవరి 2025 పూర్ణమి తిథి నుంచి 26 ఫిబ్రవరి మహాశివరాత్రి వరకు మహా కుంభ మేళా జరగనుంది. పవిత్రమైన ఈ మహా కుంభ పర్వంలో పవిత్ర స్నానానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ శుభ సమయంలో గ్రహాలు, నక్షత్రాల సంగమం అంతా పవిత్ర జలంలో ఉంటుంది. ఈ సమయంలో స్నానాలు చేసిన వారికి చంద్రుడు తదితర గ్రహాల అనుగ్రహం లభిస్తుందని చాలా మంది నమ్ముతారు. అంతేకాదు ఆరోగ్యవంతమైన శరీరంతో సహా పుణ్య ప్రయోజనాలు ఎన్నో దక్కుతాయని చాలా మంది నమ్మకం. మహా కుంభ మేళా సందర్భంగా యజ్ఞం ఏర్పాటు చేసిన సతీష్ కుమార్ మరియు వారి స్నేహితులను అభినందించారు, అదేవిధంగా తెలంగాణ రాష్టం లో యువత ధర్మ పరిరక్షణ, గో రక్షణ కోసం ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మల్కాజ్గిరి పార్లిమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ బీజేపీ సీనియర్ నాయకులు గంగాని శ్రీను అరుణ్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు ఎర్ర ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు...

## శ్రీసాయి ఎడ్యుకేషనల్ అకాడమీ

# ఆధ్వర్యంలో కెరియర్ కౌన్సిలింగ్ సెమినార్

■ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

■ స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్



**కాప్రా, జనవరి 5, (నవభూమి న్యూస్):**-మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధి తిరుమలనగర్ కాలనీలోని జీహెచ్ఎంసీ గ్రౌండ్ లో శ్రీ సాయి ఎడ్యుకేషనల్ అకాడమీ నిర్వాహకులు ప్రసాద్ ఆధ్వర్యంలో డైరెక్టర్ నానో ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ కెరియర్ కౌన్సిలర్ అండ్ మోటివేషనల్ స్పీకర్ వై.శ్రీనివాస్ ప్రేరణాత్మక ఉపన్యాసంతో నిర్వహించిన కెరియర్ కౌన్సిలింగ్ సెమినార్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు హాజరైనారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఉపన్యాస కొత్తగా చేసినటువంటి కెరియర్ కౌన్సిలర్ వై. శ్రీనివాస్ చెప్పినటువంటి మాటలు స్థానిక ప్రజల్ని యువతను ఎంతో ఆకట్టుకోగా, జీవితానికి సంబంధించి ఎలాంటి సమయాల్లో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి జీవితాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే మనలో మార్చుకోవాల్సిన విషయాలు తీసుకోవాల్సిన నిర్ణయాలు ఎలా ఉండాలి అని, నమ్మకం పట్టుదలతో ముందుకు వెళ్లాలని ప్రేరణాత్మక అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ కాలనీలో యువతకు ఇలాంటి మోటివేషనల్ స్పీచ్ లు ఎంతో అవసరమని వాళ్లు విద్య, ఉద్యోగం ఇలాంటి భవిష్యత్తు నిర్ణయాల పైన ఒక నమ్మకాన్ని కల్పించుకుంటూ పట్టుదలతో ముందుకు వెళ్లే ఆస్కారం ఎంతో ఉంటుందని ఇలాంటి కౌన్సిలింగ్ సెమినార్లు నిర్వహించడం చాలా మంచి నిర్ణయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు మల్లేష్ గౌడ్, అమరేంద్రబాబు మరియు కార్యవర్గం స్థానిక యువత కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ నిర్మాణాన్ని నిలుపు చేయాలనీ కాలనీవాసుల రాస్తారోకో ధర్నా

■ స్థంభించిన రాకపోకలు







**కుత్బుల్లాపూర్ - జనవరి 5:(నవభూమి ప్రతినిధి)**ఆదివారం ఉదయం హెచ్ఐఎల్ కాలనీ నివాసులు అందరు కలిసి హెచ్ఎఎల్ కాలనీలో పారడైస్ ఫంక్షన్ హాల్ వెనకాల కొత్తగా నిర్మిస్తున్న సెల్ ఫోన్ టవర్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ ధర్నా చేయడం జరిగింది. కాలనీవాసులు పిల్లలతో సహా హెచ్ఎఎల్ కాలనీ కమాన్ దగ్గర రాస్తారోకో నిర్వహించారు.. సుమారు రెండు కిలోమీటర్ల వరకు ట్రాఫిక్ జామ్ రావడం జరిగింది. పోలీస్ వాళ్ళ జోక్యంతో రాస్తారోకో విరమించారు.. జీడిమెట్ల పోలీసులు సెల్ఫోన్ టవర్ నిర్మిస్తున్న ప్రాంతానికి వచ్చి ఆ ఫ్లాట్ ఓనర్ తో మాట్లాడి సోమవారం ఉదయం పోలీస్ స్టేషన్ కు రమ్మని పిలవడం జరిగింది. వారితోపాటు కాలనీ వాళ్ళని కూడా రమ్మని కోరడం జరిగింది. అప్పటివరకు ఎలాంటి నిర్మాణము చేయొద్దని ప్లాట్ ఓనర్ను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎఎల్ కాలనీ పెద్దలు మూర్తి ఆంజనేయులు కమలాకర్ శ్రీనివాస్ రావు , రాం మోహన్ , పరిష శ్రీనివాస్ శ్రీనివాసరెడ్డి శంకర్ జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం





**పఠాన్ చెరు – నవభూమి ప్రతినిధి –** గుమ్మడిదల గ్రామానికి చెందిన జిన్న కనకయ్య గడ్డివాము ఆదివారం ప్రమాదవశాత్తు పూర్తిస్థాయిలో దగ్ధమైంది.స్థానికుల సమాచారం మేరకు విషాన్ని తెలుసుకున్న సిజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అనంతరం హుటాహుటిన ఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధిత రైతు కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పిస్తూ తన వంతు ఆర్థిక సహాయంగా 10,000 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, స్థానికులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సింగారం నరసింహ మృతి పార్టీకి తీరని లోటు

### నియోజక వర్గ కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ – జనవరి 5:** సింగారం నరసింహ ఉమ్మడి నలగొండ జిల్లా వెల్మజాల గ్రామ వాస్తవ్యులు తరాల నుండి భారత కమ్యూనిస్టు పార్టీ లో పని చేస్తున్న కుటుంబం వారిది తదనుగుణంగా జగద్గిరిగుట్ట అంజయ్య నగర్ శాఖ లో సభ్యత్వం తీసుకొని నాటినుండి నేటి వరకు పార్టీకి ఒక నిబద్ధతతో పని చేసిన కార్యకర్త నరసింహ.ఒక సందర్భంలో శాఖ సహాయ కార్యదర్శిగా పని చేసిన ఘనత తనకు దక్కుతుంది.పెద్దలు ఎత్తిన ఎర్ర జండాను తన భుజాలపై మోస్తూ బడుగు జీవుల బతుకుల్లో వెలుగులు నింపేందుకు నిరతం శ్రమించి, ఎప్పుడు ఒక కొత్త ఆలోచనలతో ప్రజలకు జెండాను దగ్గర చేసే విధంగా వినూత్న ఆలోచనలు చేసే వారు.సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న వారి పూర్వీకుల ఉద్యమ స్ఫూర్తి తో మలిదశ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన వంతుగా ఉద్యమంలో పాల్గొని తనదైన శైలిలో ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను తెలిపిన నరసింహ.తన కృషిని పార్టీ ఎన్నడూ మరువలేదు.ఒక సందర్భంలో ప్రజానాట్య మండలి సభ్యునిగా కళాకారునిగా ప్రజా సమస్యలపై తనదైన శైలిలో నటనను ప్రదర్శించిన నరసింహ నేడు తను మన మధ్యలో లేకపోవడం పార్టీ శ్రేణుల్లో తీరని దిగ్భ్రాంతిని కలిగించింది.జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మండల సహాయ కార్యదర్శి కత్తుల దుర్గేయ్య,శాఖా కార్యదర్శి వెంకటేష్,ప్రవీణ్,రాములు,సీనియర్ నాయకులుడప్పురామస్వామి, బాబు,వెంకన్న,పార్టీ శ్రేణులు, తదితరులు నివాళులు అర్పించారు.

## ఉద్యోగులు పదవి విరమణ అనంతరం ప్రజాసేవ చేయాలి

### రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

**పాల్వంచ జనవరి 5 నవభూమి ప్రతినిధి:** ఉద్యోగులు తమ పదవి విరమణ అనంతరం ప్రజాసేవ చేయాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక కేటీపీఎస్ (ఓ అండ్ ఎం) లో గత 28 సంవత్సరాలుగా వివిధ హోదాలలో పనిచేసి, మొదటి గ్రేడ్ ఫోర్ మన్ గా పదవి విరమణ చేస్తున్న గుర్రం వెంకటరత్నం రిటైర్మెంట్ సందర్భంగా అభినందన, సన్మాన సభ ఏర్పాటు చేశారు.

# చరిత్ర సృష్టించిన 'జై ద్వారకా' క్యాంపెయిన్

**హైదరాబాద్, జనవరి 5, నవభూమి ప్రతినిధి.**

ప్రాచీన ద్వారక నగరాన్ని పునరావిష్కరించేందుకు సంస్థ కృషి
ద్వారకా సముద్రంపై రికార్డు సృష్టించిన శ్రీకృష్ణ జల జప దీక్ష
ఫిబ్రవరిలో ద్వారకా సముద్రంపై గిన్నిస్ రికార్డు
పరిశోధనల వివరాలు తెలిపిన ప్రసిద్ధ చరిత్రకారుడు రవీంద్రజిత్

హైదరాబాద్:సముద్ర గర్భంలో ఉన్న పురాతన గుజరాత్‌లోని ద్వారక నగరం ఒకప్పుడు ప్రపంచానికి రాజధానిగా ఉండేదంటూ ప్రసిద్ధ చరిత్రకారుడు రవీంద్రజిత్ చేసిన పరిశోధనలో అనేక సంచలనాత్మక విషయాలు బయటపడ్డాయి. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇట్స్ సిక్స్త్ వావ్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ద్వారక నగరంపై కొన్నేళ్లుగా చేస్తున్న పరిశోధనలు, కార్యక్రమాలు గుజరాత్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వ ప్రశంసలు కూడా పొందింది. ప్రపంచ నీటి లోతట్టు నగరాల దినోత్సవం సందర్భంగా (డిసెంబర్ 21న) ద్వారకలో జై ద్వారకా క్యాంపెయిన్‌లో భాగంగా నిర్వహించిన శ్రీకృష్ణ జల జప దీక్ష ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు సాధించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో శ్రీకృష్ణ జల జప దీక్ష చేసిన రవీంద్రజిత్ టీమ్ కు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అడ్జుడికేటర్ స్వర్ణ శ్రీ సర్టిఫికెట్ అందించి అభినందించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రసిద్ధ చరిత్రకారుడు రవీంద్రజిత్ మాట్లాడుతూ.. "డిసెంబర్ 21న ద్వారకలో 'జై ద్వారకా' క్యాంపెయిన్‌లో భాగంగా ప్రపంచ నీటి లోతట్టు నగరాల దినోత్సవం సందర్భంగా శ్రీకృష్ణ జల జప దీక్ష నిర్వహించాము. గుజరాత్ పర్యాటక మంత్రిత్వ శాఖ, కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతమైంది. తెలంగాణ రాష్ట్ర పౌరుడిగా ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి ప్రపంచ రికార్డుల్లో భాగమవ్వడం గర్వంగా ఉంది. ప్రాచీన ద్వారక నగరంను పునరావిష్కరించేందుకు, సముద్ర తలాలలో మళ్లీ తవ్వకాలను ప్రారంభించమని భారత ప్రభుత్వానికి వినతి చేయడం ఈ శ్రీకృష్ణ జల జప దీక్ష ముఖ్య ఉద్దేశం. మా 'ఇట్స్ సిక్స్త్ వావ్' సంస్థ నుంచి నిర్వహించిన ఈ కార్యక్రమానికి పూర్తిస్థాయిలో సహకరించిన గుజరాత్ ప్రభుత్వా, కేంద్ర ప్రభుత్వ టూరిజంకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం." అని చెప్పారు. రికార్డు సృష్టించిన శ్రీకృష్ణ జల జప దీక్ష కార్యక్రమంలో జరిగిన ముఖ్య ఘట్టాలులి గతంలో ప్రధాని నరేంద్ర మోదీ ద్వారక తీరంలో స్కూబా డైవింగ్ నిర్వహించిన స్థలంలోనే.. రవీంద్రజిత్‌తో పాటు ఏడుగురు స్కూబా డైవర్లతో సముద్రంలో జల జప దీక్ష నిర్వహించారు. అదే సమయంలో సముద్రంపైన సగభాగం నీటిలో శ్రీకృష్ణ జల జప దీక్షలో 70 మంది పాల్గొన్నారు. సముద్ర గర్భంలోని పురాతన నగరం కోసం పూర్తిస్థాయిలో తవ్వకాలు విజయవంతమవ్వాలని ఆశిస్తూ హవన పూజ నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ద్వారక నగరంపై మరోసారి అందరి దృష్టిని నిలిపింది. సముద్రంలో అత్యధిక మంది డైవర్లు ఆధ్యాత్మిక సాధన చేసిన సంఘటనగా ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఈ కార్యక్రమం కొత్త రికార్డు నమోదు చేసింది. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ ద్వారక కథ ఆధారంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు అందరి దృష్టిని ఆకర్షించాయి.గిన్నిస్ రికార్డు ద్వారక నగరం ఒకప్పుడు ప్రపంచానికి రాజధానిగా ఉండేదంటూ పరిశోధించి పలు ఆధారాలు సేకరించారు ""ఇట్స్ సిక్స్త్ వావ్" సంస్థ సభ్యులు. ఈ నేపథ్యంలో "జై ద్వారకా క్యాంపైన్"లో భాగంగా యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల జాబితాలోకి ద్వారకను చేర్చేందుకు ఈ సంస్థ ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో "ప్రపంచ పర్యాటక రేస్‌లైన్స్ డే" సందర్భంగా ఫిబ్రవరి 17న ద్వారకా సముద్రం నీటిపై "జై ద్వారకా" లోగో రూపాన్ని700 మందితో రూపొందించబోతున్నారు. ఈ ప్రయత్నం గిన్నిస్ వరల్డ్ రికార్డును అందుకోబోతోంది. ఈ లోగో శ్రీ కృష్ణుని 7 నెమలి రెక్కలుగా, ప్రపంచంలోని 7 ప్రాచీన నాగరికతలను సూచిస్తుంది. ఈ కార్యక్రమంలో ప్రసిద్ధ చరిత్రకారుడు, "ఇట్స్ సిక్స్త్ వావ్" జనరల్ సెక్రటరీ రవీంద్రజిత్, భారత భారతి జాతీయ అధ్యక్షుడు వినయ్ పాత్రలే, జై ద్వారకా ప్రచార ఆర్గనైజర్స్ సిక్స్త్ వావ్ ప్రెసిడెంట్ షాహీ ఖాన్, జై ద్వారకా ప్రచార అంతర్జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ మీనాక్షి పద్మనాభన్, ఇండియా చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కొండకింది, తెలంగాణ చైర్మన్ కలదర్ వల్లం, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అడ్జుడికేటర్, కూచిపూడికి అంతర్జాతీయ రాయబారి స్వర్ణ శ్రీ, ఇంటర్నేషనల్ చైర్మన్ కిషోర్ పుల్ల తదితరులు పాల్గొన్నారు.









## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను
# పంపిణీ చేసిన శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు – నవభూమి ప్రతినిధి –**అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, డివిజన్లు, మున్సిపాలిటీలకు చెందిన 125 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన ఒక కోటి 25 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో అరులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, తహసీల్దార్లు రంగారావు, రాధ, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు



**పఠాన్ చెరు – నవభూమి ప్రతినిధి** – సిపిఎం రాష్ట్ర నాలుగవ మహాసభల సందర్భంగా పఠాన్ చెరు మండలం ముత్తంగి గ్రామంలోని గాయత్రి నగర్ లో ఆదివారం ప్రణబ్ హాస్పిటల్ వారి సహకారంతో ఫ్రీ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు జె.మల్లికార్జున మాట్లాడుతూ దేశంలో ప్రజలందరికీ ఉచిత వైద్య పథకాన్ని ప్రవేశపెట్టాలని ఆయన అన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే దేశ ముందుకు పోతుందని ఉత్పత్తి జరుగుతుందని ఆయన తెలిపారు. వైద్యము ప్రస్తుత పరిస్థితుల్లో బాగా ఖరీదైనదిగా ఉన్నదని అన్నారు. పాలకులు ప్రజల ఆరోగ్యాన్ని ఏమాత్రం పట్టించుకోవడం లేదని, హాస్పిటల్లో డాక్టర్లను సిబ్బందిని పెంచాలని అత్యధిక యంత్రం తేవాలని ఆయన తెలియజేశారు . అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి కే.రాజయ్య మాట్లాడుతూ వైద్యాన్ని ఖరీదు మాయం చేయకూడదని కోరారు. క్యూబా చైనా కమ్యూనిస్టు దేశాలు ఉన్న విధానాన్ని అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు ఏరియా కార్యదర్శి నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు రాజు, ఆంజనేయులు, దవలప్ప, ఆసన్, అసోసియేషన్ అధ్యక్షులు,కార్యదర్శిలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బండల మల్లన్న జాతర మహోత్సవం

### మల్లన్న ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

### పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు – నవభూమి ప్రతినిధి** –మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ కేతకి రేణుక ఎల్లమ్మ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన స్వామి వారి కళ్యాణ మహోత్సవం, జాతరలో ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు జాతరలు ప్రతీక అన్నారు. నియోజకవర్గంలో నూతన దేవాలయాలతో పాటు పురాతన ఆలయాల జీర్ణోద్ధారణకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, గూడెం పల్లవి విక్రమ్ రెడ్డి, మల్లేష్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగులు పదవి విరమణ అనంతరం ప్రజాసేవ చేయాలి

**పాల్వంచ జనవరి 5 నవభూమి ప్రతినిధి:** ఉద్యోగులు తమ పదవి విరమణ అనంతరం ప్రజాసేవ చేయాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.

స్థానిక కేటీపీఎస్ (ఓ అండ్ ఎం) లో గత 28 సంవత్సరాలుగా వివిధ హోదాలలో పనిచేసి, మొదటి గ్రేడ్ ఫోర్ మన్ గా పదవి విరమణ చేస్తున్న గుర్రం వెంకటరత్నం రిటైర్మెంట్ సందర్భంగా అభినందన, సన్మాన సభ ఏర్పాటు చేశారు.

### మహిళల హక్కుల కోసమే తన న్యాయశాఖ

# మంత్రి పదవికి రాజీనామా డాక్టర్ బిఆర్ అంబేద్కర్

■ **సీనియర్ దళిత సంఘాల నాయకులు రావుల అంజయ్య**

**కంటోన్మెంట్, నవ భూమి ప్రతినిధి , జనవరి 5:**–భారతదేశంలో మహిళల లు సమాన హక్కులు కల్పించిన ప్రధాత అంబేద్కర్ అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని సీనియర్ దళిత సంఘాల నాయకుడు రావుల అంజయ్య తెలిపారు. ఆదివారం అల్వాల్ మున్సిపల్ సర్కిల్ పరిధిలో కౌకూరులో జై భీమ్ రైట్స్ ఫర్ ఫైట్ సంస్థ నిర్వాహకులు పోతరాజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 50 వ వారం జ్ఞానమాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా సమాజంలో వివక్షత గురై అడుగడుగునా అవమానాలు భరిస్తున్న మహిళలకు పురుష సమాజంతో సమానంగా హక్కుల కోసమే తన కేంద్ర న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసిన మహాత్ముడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని సీనియర్ దళిత సంఘాల నాయకుడు రావుల అంజయ్య కొనియాడారు. భారతదేశంలో ఆచారాలు వ్యవహారాల పేరిట మహిళలపై వివక్షత చూపారని పొరపాటున భర్త చనిపోతే జీవించి ఉన్న మహిళను సతీసహగమనం పేరుమీద ఆమెను కూడా కాల్చే వారిని ఇది సభ్య సమాజం తల దించుకునే చర్యని ఇలాంటి చట్టాలను రూపుమాపి న బ్రిటిష్ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు . ఆ తర్వాత కాలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహిళలకు ఓటు హక్కుతో పాటు విద్య ఉపాధి ఆస్తి హక్కు తో పాటు అన్ని రంగాల్లో హక్కులు కల్పించాలని చెప్పారు. ప్రధానంగా ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు మెటర్నిటీ లీవ్ తో పాటు వారు ఉద్యోగాలు నిర్వహిస్తున్న ప్రాంతంలో సరియైన సౌకర్యాలు కల్పించాలని చట్టాలలో రూపొందించిన ఘనత ఆయనకే దక్కుతుందని చెప్పారు . హిందూ కోడ్ బిల్లు ద్వారా మహిళలకు పూర్తిస్థాయిలో రక్షణను కల్పించాలని ప్రయత్నం చేసినప్పుడు . ఆనాటి మతవాదులు మతాలు ఆచారాల పేరు మీద పూర్తిస్థాయిలో అంబేద్కర్ ప్రతిపాదించిన బిల్లును ఆమోదించకపోవడంతో మనస్థాపానికి గురైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహిళల కోసమే తన పదవికి రాజీనామా చేసిన మహానుభావుడని రావుల అంజయ్య కొనియాడారు . భారతదేశంలో అణగారిన సమాజం అందరూ ఐక్యంగా ఉన్నప్పుడే సాధించుకోగలమని సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు చెప్పారు. సికింద్రాబాద్ అల్వాల్ ప్రాంతంలో జ్ఞానమాల ప్రతి ఆదివారం నిర్వహించి ప్రజలను చైతన్యం చేయటానికి తమ వంతు కృషి చేస్తున్నామని చెప్పారు . హక్కులు ఆడుకుంటే రావు పోరాడితే వస్తాయని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పష్టం చేశారని ఆడుగు జాడల్లో నిరంతరం పోరాటం చేయడం వలన హక్కుల సాధన సాధ్యమవుతుందని వివరించారు. రావుల అంజయ్య ఆస శ్రీరాములు తో పాటు సీనియర్ అంబేద్కర్ రావుల నరసింహా వై రవి మహనీయులకు పూలమాలంకరణ చేయగా సీనియర్ నాయకులు నరసింహారావు, డి ఎం శ్యామ్ రావు మహిళా నాయకురాలు శ్రీమతి జక్కుల భాగ్యమ్మ దొంతు లక్ష్మీబాయి హెచ్ మంగా జి నాగమణి దళితరత్న పోతరాజు శ్రీనివాస్ (జేబీఎస్) ఉపాధ్యక్షుడు గుమ్మడి బాల నరసింహా ట్రెజరర్ మేకల రమేష్ తుమ్మల నర్సింగ్ రావు. పి ఎస్ దత్త స్వరూప్ మొదలుకు వారు పాల్గొని జై భీమ్ నినాదాలతో ఘనంగా నివాళులు అర్పించారు. లోతుకుంట లో 96 వ వారం కంటోన్మెంట్ ఆల్వాల్ రిహద్దులోని లోతుకుంటలో 96వ జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పెద్ద లింగన్న గారి మహేష్ పూలమాలవేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో లోతుకుంట జ్ఞానమాల కమిటీ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ లు పాల్గొన్నారు .యాప్రాల్ లో ఆదివారము యాప్రాల్ అంబేద్కర్ సంఘము ఆధ్వర్యంలో 54వ ఆదివారం అంబేద్కర్ విగ్రహ జ్ఞానమాల కార్యక్రమం విజయవంతముగా సాగింది ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు ,వై పెంటయ్య ,వై నర్సింగ్ రావు, అధ్యక్షులు చిత్రామహేష్ కుమార్, ట్రెజరర్ కే బాలయ్య ,డాక్టర్ శివరామకృష్ణ,సూర్య కుమార్ ,రాజా రవి ,ఎం యాదగిరి, ఎం నర్సింగ్ రావు ,బిక్షపతి ,బాల నరసింహ, రాచ రాము, రాచ యుగంధర్ లు పాల్గొన్నారు. ఓల్డ్ వాళ్ళ అంబేద్కర్ నగర్లో 81 వారం జ్ఞన మాల ఓల్డ్ ఆల్వాల్ అంబేద్కర్ నగర్లో 81వ వారాలుగా మహ నీయులకు జ్ఞాన మాలలు వేస్తున్న గద్దర్ అభిమానుల సంఘం, అణ గారిన ప్రజల హక్కుల పోరాట కమిటి,జజ్జనక కళా మండలి. మరియు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘాల నాయకులకులు. ఈ కార్య క్రమంలో సి.యల్.యాదగిరి, జి. రాజయ్య, సి.యల్.క్రిష్ణ, డప్పు ఆనంద్, రైల్వే బాలరాజ్,మూర్తి, కే. శ్రీనివాస్, కే.పీ.చందర్,రమేశ్, ఐలయ్య, ఎల్లమయ్య,నరసింహ, రవి, సందీప్, మొదలగు వారు పాల్గొన్నారు.




















# స్వీయ ఆత్మరక్షణకు క్రమశిక్షణకు కరాటే విద్య దోహదం

## నీలం మధు ముదిరాజ్

### సక్సెస్ శోటోకాన్ కరాటే రాష్ట్రస్థాయి పోటీల ప్రారంభోత్సవంలో నీలం మధు

**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి**-స్వీయ ఆత్మరక్షణకు క్రమశిక్షణకు కరాటే విద్య దోహదం చేస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.ఆదివారం సంగారెడ్డి నియోజకవర్గం కంది మండలం ఎద్దుమైలారం గ్రామ పరిధిలోని ఓడిఎఫ్ సారత్ కమ్యూనిటీ హాల్లో నిర్వాహకులు శ్రీనివాస్ మరియు వారి బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 8వ స్టేట్ లెవెల్ సక్సెస్ శోటోకాన్ కరాటే పోటీలను సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి, నీలం మధు మాట్లాడుతూ యుద్ధకళగా ప్రచారంలోకి వచ్చిన కరాటే వ్యక్తిగత ఆత్మ రక్షణతో పాటు వ్యాయామంగాను పనికొస్తుందన్నారు. మహిళలు తమ రక్షణ కోసం కరాటే ను నేర్చుకోవాలని వారు సూచించారు. కరాటే శిక్షణ అందిస్తూ ఎంతోమంది కరాటే సాధకులను తయారు చేస్తున్న సక్సెస్ షోటోకన్ కరాటే నిర్వాహకులను నీలం అభినందించారు. భవిష్యత్తులో కరాటే యోధులకు పూర్తిస్థాయిలో తన సహాయ సహకారాలు అందిస్తానని నీలం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి రాజు, తలారి ఈశ్వర్, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి,మోకిలా వెంకటేష్, రాజు గౌడ్,బాలు,సతీష్, పాండు,గోపాల్, నిర్వాహకులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.















# విజయ మాధవి సాంస్కృతిక అకాడమీ సంక్రాంతి సంబరాలు

## నాట్య ప్రదర్శనలు చేసిన విద్యార్థినులకు అవార్డులు




**ఖైరతాబాద్, జనవరి 05 (నవభూమి ప్రతినిది)**-అబిట్స్ సరస్వతి పరిషత్ హాల్ నందు విజయ మాధవి సేవా సాంస్కృతిక అకాడెమీ వారు ఉత్తమ నాట్య ప్రదర్శినలు చేసిన విద్యార్థుల కు చీఫ్ గెస్ట్ మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి చేతుల మీదగా అవార్డులు అందజెయ్యటం జరిగింది. ఈ సందర్భంగా వేణుగోపాల్ చారి మాట్లాడుతూ విద్యార్థులు చేసిన నాట్య ప్రదర్శన చాలా బాగున్నాయి అని ప్రశంసించారు.ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఉత్తమ ప్రదర్శనలు అవార్డు విజేత విద్యార్థుల పేర్లు,ధైన్వి,శివాని,హన్షిత,మధురలేఖ,యోగిని వ్యాస్,గురువు: ముస్కాన్ గుప్తా,గురు శ్రీ భవానీ కామేశ్వరి,కె, శాంతి శ్రీ,స్టూడెంట్స్ ట్రెయింగ్ సాధన కళా కేంద్ర, ఎస్ ఉదయ, బి కార్తీక రెడ్డి,పి ప్రణవిక,పి దీపికరెడ్డి, బి అక్షర ,ఘోస్ట్ హుసీర్ ,సంత్ కందిరి పద్మావళి గౌరవ అతిథి ,అను ప్రసాద్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.







# కాంగ్రెస్ సర్కార్‌పై ఇష్టమొచ్చినట్లు ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్‌నేతలు

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపణ

**హైదరాబాద్, జనవరి 5, నవభూమి ప్రతినిధి**-బిఆర్ఎస్ నేతలు ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన సంక్షేమ పథకాలు బారాబర్ అమలు చేస్తాం... ఇది ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం కట్టుబడి ఉంది పాలకుల కోసం కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వదు, ఐదు ఎకరాల కే పరిమితం చేస్తుంది అని బీఆర్ఎస్ నేతలు ఏది పడితే అది ప్రచారం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారి మీడియా సంస్థల్లో, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారు. 10 సంవత్సరాలు పాలించిన టిఆర్ఎస్ నేతలు ఒక్క హామీ పూర్తి చేయలేదు. మేము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 50,000 ఉద్యోగాలు భర్తీ చేశాం. గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించాము. రాష్ట్రంలో మహిళలు ఏ మూల నుంచి ఏ మూలకైనా ప్రయాణం చేసేందుకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించాము. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షల కు పెంచాం. 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు వినియోగించే పేదలకు ఉచితంగా విద్యుత్తు, పంటల బీమా, రైతు బీమా అమలు చేస్తున్న ము. సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తూ.. చివరి గింజ వరకు కొనుగోలు చేశాం. పాత పథకాలకు కోత విధించకుండా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు పోతుంది. మేం అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం, రేషన్ కార్డులు, రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు ప్రకటించాము .. ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేర్చుకుంటూ పోతున్నాం.. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు సగర్వంగా తలెత్తుకొని గ్రామాల్లో ప్రచారం చేయండి.. ఇందిరమ్మ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సంక్రాంతి సంబరాలతో పాటు విస్తృతంగా ప్రచారం చేయండి ప్రజల్లోకి తీసుకువెళ్లండి పదేళ్లపాటు పాలించిన టిఆర్ఎస్ నేతలు మిగులు బడ్జెట్ లో కూడా రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయలేకపోయారు. మేము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 2 లక్షల లోపు రుణమాఫీ చేశాం. దాదాపు 22 వేల కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేశాము. ఆధార్ కార్డులో, బ్యాంకు పుస్తకంలో తప్పులు దొర్లి రుణమాఫీ కాకపోతే ఇంటింటికి సర్వే చేసి వారికి కూడా 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశాము బి ఆర్ ఎస్ నేతలు ఎన్ని కుట్రలు చేసినా, ఇబ్బందులు సృష్టించిన ఇందిరామ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుంది సంక్రాంతికి రైతు భరోసా ఇవ్వబోతున్నాము. ఏడాదికి 12,000 రైతుల ఖాతాలో జమ చేస్తాము. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26 నుంచి రైతు భరోసా నిధులు రైతులకు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తాం భూమిలేని నిరుపేద కూలీలు కూడా మా బిడ్డలే.. వారి బ్యాంకు ఖాతాల్లో ఏడాదికి 12,000 జమ చేస్తాం. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటాం. బంగారు తెలంగాణ చేస్తామని 10 సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ నేతలు ఇల్లు కూడా ఇవ్వలేదని నా పాదయాత్ర సమయంలో మీరంతా ఆవేదన వ్యక్తం చేశారు. మీ ఆవేదనను అర్థం చేసుకొని ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో 3500 ఇల్లు నిర్మించబోతుంది. ఇంటికి ఐదు లక్షల రూపాయల పెట్టుబడింది ప్రభుత్వం అందిస్తుంది. ఈ ఏడాది 5వేల కోట్లతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచితంగా కరెంటు సరఫరా చేస్తున్నాం. ప్రజా ప్రభుత్వం ప్రతి పని ప్రజల కోసం చేస్తుంది. పెద్ద ఎత్తున సంక్రాంతి సంబరాలు చేసుకోండి.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి విస్తృతంగా ప్రచారం చేయండి

# రైతుభరోసాతోవ్యవసాయానికి పండుగ.. సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జనవరి 5, నవభూమి ప్రతినిధి.**-తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి కొత్త సంవత్సరంలో మంచి జరగాలని, వ్యవసాయాన్ని పండగ చేయాలని రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకున్నాం వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ ఎలాంటి షరతులు లేకుండా ప్రతీ ఎకరానికి రైతు భరోసా అందించాలని నిర్ణయం తీసుకున్నాం. ప్రస్తుతమున్న రూ.10వేల రైతు భరోసాను రూ.12వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నాం. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఆర్థిక సాయం అందించాలని నిర్ణయం తీసుకున్నాం ఈ పథకానికి "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంగా" నామకరణం చేస్తున్నాం. రేషన్ కార్డులు లేని వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నాం. జనవరి 26, 2025 నుంచి ఈ పథకాలు ప్రారంభమవుతాయి. రాజ్యాంగం అమలు జరిగి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ పథకాలు అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నాం. వ్యవసాయ యోగ్యం కాని భూములకు (మైనింగ్, కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, రహదారులు, నివాస, పారిశ్రామిక, వాణిజ్యఅవసరాలకు ఉపయోగించే భూములు, నాలా కన్వర్టెడ్ భూములు, వివిధ ప్రాజెక్టులకు ప్రభుత్వం సేకరించిన భూములకు) రైతు భరోసా వర్తించదు. ప్రభుత్వ ఆదాయం పెంచడం, ప్రజలకు పంచడమే మా






ప్రభుత్వం విధానం.

## కబడ్డీ పోటీలను ప్రారంభించిన కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ నవభూమి** సూరారం కాలనీ అంబేద్కర్ గ్రౌండ్స్ లో నిర్వహించినటువంటి కబడ్డీ పోటీలను ప్రారంభించిన కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి గారి తనయుడు సోమశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పోటి నిర్వాహకులు నవాతు హర్ష, విక్రమ్, దుర్గ మరియు తదితరులు పాల్గొన్నారు.







## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేకూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్- జనవరి 5:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం పరిధిలోని 130వ డివిజన్ సుభాష్ నగర్ చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దాత్రిక శ్రీనివాస్ ఇటీవల కాలంలో దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదం జరిగి ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయిన విషయం తెలుసుకున్న కూన శ్రీశైలం గౌడ్ వారి ఇంటికి వెళ్లి శ్రీనివాస్ను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా గుబ్బల రమణ, బొబ్బా ప్రసాద్,, మల్లేష్ గౌడ్, పాటిల్, రంగనాథ్, చక్రి, నర్సింగరావు, మోహన్ రావు, మురళి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు...

## గార్ల ఒడ్డు దేవాలయంలో ఎమ్మెల్యే పూజలు

**ఏన్కూరు, నవ భూమి, జనవరి** 5:మండల పరిధిలోని గార్లఒడ్డు గ్రామంలో స్వయంభు వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ఆదివారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. నూతన సంవత్సర సందర్భంగా మొట్టమొదటిసారిగా ఆలయానికి వచ్చి పూజలు చేసిన ఆయన నియోజకవర్గ ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని, రైతులకు మంచి పంటలు పండాలని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర కుమార్, నాయకులు పాశం శ్రీనివాసరావు, భూక్యాలాలు నాయక్, పటాన్ మజీద్ ఖాన్, వీరు నాయక్, లచ్చి రామ్ నాయక్, ,ప్రేలపోలువర శంకర ప్రసాద్, నన్నే ఖాన్, సాయి రోహిత్, పంతగాని నరేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈపీఎస్. పెన్షనర్ల జాతీయ పోరాట
# సమన్వయ సమితి సెమినార్ జయప్రదం చేయండి

- తెలంగాణ అల్ పెన్షనర్స్ రిటైర్డ్
- పర్సన్స్ అసోసియేషన్' ఆల్వాల్ ఏరియా కమిటీ సమావేశం విజ్ఞప్తి





**అల్వాల్ , నవ భూమి ప్రతినిధి , జనవరి 5 :** –తెలంగాణ ఆల్ పెన్షనర్స్ మరియు రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ టా ప్రా ఆల్వాల్ ఏరియా కమిటీ సమావేశం ఆదివారం ఆల్వాల్ లో జరిగింది. ఈ సమావేశానికి ఆల్వాల్ ఏరియా కమిటీ అధ్యక్షుడు నరసింహారావు అధ్యక్షత వహించారు.ప్రధాన కార్యదర్శి ఎస్. వై. కొండలరావు సమావేశానికి స్వాగతం పలికారు. పెన్షన్ అనేది ప్రభుత్వాలు విదిలించే బిక్ష కాదని, ఒక హక్కు అని నినదించి, పోరాటం చేసి, సుప్రీంకోర్టులో విజయ సాధించిన స్వర్గీయ డి. కే. నకారా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. టాప్రా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు వి. చెన్నకేశవులు, ప్రధాన కార్యదర్శి టి. బాలగంగాధరరావు లు అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు మాట్లాడుతూ టాప్రా సంస్థలో కేంద్ర, రాష్ట్ర, ఈ. పీ. ఎస్., కోల్ మైన్స్ పెన్షనర్లు సభ్యులుగా ఉంటారని, ప్రస్తుతం ఈ. పీ. ఎస్. పెన్షనర్లు అతి తక్కువ పెన్షన్ తో చాలా ఇబ్బందులు పడుతున్నారని, వారి కనీస పెన్షన్ రు. 9000 చేయాలనే డిమాండ్ ఎంతోకాలంగా ఉందని, కానీ కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ నేపథ్యంలో ఈనెల 8 వ తేదీన హైదరాబాదు లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ. పీ. ఎస్. పెన్షనర్ల జాతీయ పోరాట సమన్వయ సమితి సమావేశం జరుగుతోందని, ఈ సమావేశానికి సుమారు 10 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారని, కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని ఖండిస్తూ, కనీస పెన్షన్ రు. 9000 సాధించడానికి పోరాటాన్ని ఉధృతం చేసే కార్యక్రమానికి రూపకల్పన చేస్తారని ఆయన అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బాలగంగాధరరావు మాట్లాడుతూ టాప్రా సంస్థ ఒక తల్లి వంటిదని, తన అందరి పిల్లలను ప్రేమగా చూస్తుందని, కష్టంలో ఉన్న సంతానం పట్ల మరింత జాగ్రత్తలు తీసుకుంటుందని, అలాగే టాప్రా ప్రస్తుతం ఈ.పీ. ఎస్. పెన్షనర్ల కోర్కెల సాధన కోసం కార్యక్రమాలు తీవ్రతరం చేస్తున్నదని, మిగతా పెన్షనర్లు కూడా సంఘీభావం ప్రకటించాలని ఆయన కోరారు. జనవరి 8 నాటి జాతీయ సమన్వయ సమావేశానికి అందరూ మద్దతు ప్రకటించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశానికి మరో అతిధిగా విచ్చేసిన టాప్రా మల్కాజిగిరి ఏరియా కమిటీ కార్యదర్శి జి. ఆర్. విజయ్ కుమార్ మాట్లాడుతూ పెన్షనర్లు అందరూ సంఘటితం అయితేనే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల కుట్రలను ఎదుర్కోవచ్చని అన్నారు. అనంతరం సమావేశంలో టాప్రా ముద్రించిన కాలమానిని, డైరీలను ఆవిష్కరించారు.

ఆల్వాల్ ఏరియా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నరసింహారావు, కొండలరావులు, సాన సురేందర్ మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా శాఖలు ఇచ్చే సూచనలు పాటిస్తూ, అన్నీ కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ పెన్షనర్ల సంఘటిత శక్తికి సహక రిస్తామని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, , ప్రభాకర్ తదితరులు మాట్లాడారు. సాన రవీందర్ వందన సమర్పణ చేశారు.

# గ్రామీణ ప్రాంత యువత క్రీడల్లో రాణించాలి

- పట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కరుణాకర్
- రాయపోల్ గ్రామంలో సంక్రాంతి క్రికెట్ లీగ్ ప్రారంభం







**ఇబ్రహీంపట్నం, జనవరి 5 (నవభూమి ప్రతినిధి) :** –గ్రామీణ ప్రాంత యువత క్రీడల్లో రాణించాలని ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ సూచించారు. మండల పరిధిలోని రాయపోలు గ్రామంలో రాయపోల్ ప్రీమియర్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగను యువత స్నేహపూర్వక వాతావరణం లో జరుపుకోవాలని సూచించారు. యువత ఎటువంటి చెడు వ్యసనాలకులోను కాకుండా క్రీడల్లో పోటీ తత్వాన్ని ప్రదర్శించాలని గెలుపోటములను సమానంగా స్వీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ ఉపాధ్యక్షులు మంకాల దాసు, బ్యాంకు డైరెక్టర్ జిలకపల్లి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అచ్చన శ్రీశైలం, గోదల శ్రీనివాస్ రెడ్డి, పాశం నర్సింహా, సీహెచ్ నర్సింహా, డొంకని మణికంఠ, మాడల శ్రీనివాస్ రెడ్డి, మహేష్, రాసుల శ్రీశైలం, టోర్నమెంట్ ఆర్గనైజర్లు ఎండీ. పాషా, రాజు గౌడ్, బుయ్య శివశంకర్, శివలింగం, బుయ్య శ్రీను, శ్రీశైలం, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. .

## 7వ తేదిన రమ్యగ్రౌండ్‌లో ముగ్గుల పోటీలు

**కూకట్‌పల్లి, జనవరి 05, (నవ భూమి ప్రతినిధి) :** రమ్యగ్రౌండ్ శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు కట్టా నరసింగరావు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని భావితరాలకు ముగ్గులను పరిచయం చేయాలన్న ఉద్దేశంతో



ఈ నెల 7వ తేదిన కేపీహెచ్ బీ కాలనీ 3వ ఫేజ్ లోని రమ్య గ్రౌండ్ లో శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు రమ్యగ్రౌండ్ శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు కట్టా నరసింగరావు అన్నారు. ముగ్గులు వేయాలనుకుంటున్న వారు అందుకు అవసరమైన ముగ్గులు, రంగులు, గొబ్బెమ్మలు తదితర సామగ్రి వారే తెచ్చుకోవాలన్నారు. చుక్కల ముగ్గులను మాత్రమే వేయాలన్నారు. 7వ తేదీ ఉదయం రమ్య గ్రౌండ్ కి ఎవరు ముందు వస్తే వారికి ఒకటి నుంచి బాక్సులు కేటాయించబడుతాయన్నారు. విజేతలకు మొదటి బహుమతి రూ.5000, రెండవ బహుమతి రూ.4000, మూడవ బహుమతి రూ.3000, నాలుగవ బహుమతి రూ.2000, ఐదవ బహుమతి రూ.1000 చొప్పున నగదు బహుమతులు ఉంటాయని తెలిపారు. ముగ్గులు వేసిన ప్రతి ఒక్కరికి ప్రోత్సాహకంగా గిఫ్ట్ లు ఉంటాయన్నారు. ఆసక్తిగల 18 సంవత్సరములు పైబడిన మహిళలు 7వ తేదీ ఉదయం 9.30 గంటల లోపు పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు కట్టా నరసింగరావు 88850 41041 లో సంప్రదించాలని కోరారు.

# నూతనంగా ఎన్నికైన కుర్మ సంఘం సభ్యులను సన్మానించిన దుండిగల్ మున్సిపల్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ - జనవరి 5:(నవ భూమి** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని శంభీపూర్ గ్రామ నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కురమ సంఘ అధ్యక్షులు పెద్దగొల్ల అక్కమొల్ల మనోహర కార్యవర్గ సభ్యులు దుండిగల్ మున్సిపల్ బిఆర్యం ఎస్ నాయకు లుశంభీపూర్ క్రిష్ణ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని అభినందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. అనంతరం గ్రామంలో జరగనున్న రేణుకా ఎల్లమ్మ మరియు భ్రమరాంబిక మల్లికార్జున కళ్యాణ జాతర మహోత్సవం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమ నేతకు సంవత్సర శుభాకాంక్షలు

**కుత్బుల్లాపూర్ - జనవరి 5:(నవభూమి ప్రతినిధి)**లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, మహిళా ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు పలు శుభకార్యాలు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికలు





# బీసీ సహకార ఆర్థిక సంస్థ ఛైర్మన్ ను కలిసిన భారత్ గౌడ్



**ఇబ్రహీంపట్నం, జనవరి 5 (నవభూమి ప్రతినిధి): -** తెలంగాణ రాష్ట్ర బీసీ సహకార ఆర్థిక సంస్థ ఛైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ను పోల్కంపల్లి గ్రామానికి చెందిన భారత్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలోని ఆయన నివాసంలో కల్లిసి సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# మానికొండ స్ఫూర్తితో జర్నలిస్టులు మళ్లీ ఉద్యమించాలి

- భారతీయ జర్నలిజం ధృవతార మానికొండ చలపతిరావు పుస్తక పరిచయ సభలో వక్తలు





**హైదరాబాద్, జనవరి 5, నవభూమి ప్రతినిధి.**-ప్రస్తుత సంక్షోభ సమయంలో జర్నలిస్టులు మరోసారి పాత్రికేయ ఉద్యమ పితామహుడు మానికొండ చలపతి రావు చూపిన దారిలో ఐక్యంగా తమ గళాన్ని వినిపించాల్సిన ఆవశ్యకత ఉందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. సీనియర్ జర్నలిస్టు ఆకుల అమరయ్య రాసిన భారతీయ జర్నలిజం ధృవతార మానికొండ చలపతిరావు పుస్తక పరిచయ సభ ఆదివారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో జరిగింది. నేషనల్ ఎలయెన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్.ఏ.జే), హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన ఈ సభకు ఎన్ఏజే సెక్రటరీ జనరల్ ఎన్.కొండయ్య అధ్యక్షత వహించారు. ఈ సభలో సీనియర్ జర్నలిస్టు, ప్రజాశక్తి పూర్వ సంపాదకులు ఎస్. వినయ్ కుమార్, ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు, ఎమెస్కో ప్రచురణాలయం సంపాదకులు జి.వల్లీశ్వర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్. వేణుగోపాల్ నాయుడు, సీనియర్ జర్నలిస్టులు పాశం యాదగిరి, నందిరాజు రాధాకృష్ణ, ఆకాశదర్శన్ ప్రోగ్రామ్ స్టాఫ్ అసోసియేషన్ నాయకుడు వలేటి గోపిచంద్, ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు, టైమ్స్ ఆఫ్ ఇండియా లీగల్ ఎడిటర్ ఎం.సాగర్ కుమార్, పీకాక్ క్లాసిక్స్ సంపాదకుడు ఏ.గాంధీ, సీనియర్ జర్నలిస్టు తాడి ప్రకాశ్, మిరియాల వెంకట్రావ్ ఫౌండేషన్ ట్రస్టీ పి.రామమోహన్ నాయుడు తదితరులు ప్రసంగించారు. ఎంసీ చరిత్ర నేటి తరానికి ఆదర్శనం.. మానికొండ చలపతిరావు ఎలియాస్ ఎంసీ జీవితం నేటి జర్నలిస్టు తరం ఆదర్శంగా తీసుకోవాలని, ప్రస్తుత సంక్షోభ సమయంలో ఎంసీపై పుస్తకాన్ని తీసుకురావడం ముదావహం అని జి.వల్లీశ్వర్ అన్నారు. ఎంసీ లాంటి వాళ్లు ఉద్యమించడం వల్లే నేడు ఈ మాత్రమైనా జర్నలిస్టులకు వేతనాలు, భద్రత ఉందన్నారు. జర్నలిస్టులకు వేతన బోర్డు రావడం వెనుక మానికొండ చలపతిరావు కృషి అపారమని, తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూతో, ఆయన కుమార్తె ఇందిరా గాంధీతో ఉన్న పరిచయాన్ని తన సొంతానికి కాకుండా యావత్ జర్నలిస్టుల శ్రేయస్సు కోసం వినియోగించిన మహనీయుడు ఎంసీ అని కొనియాడారు. ఈ పుస్తకాన్ని ప్రచురించిన మిరియాల వెంకట్రావ్ ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. పత్రికా స్వేచ్ఛంటే యజమానుల స్వేచ్ఛ కాదన్న ఎంసీ... సంపాదకులు చెప్పిందే వేదంగా నడిచిన కాలంలో మానికొండ చలపతిరావు 30 ఏళ్లపాటు జవహర్ లాల్ నెహ్రూ పెట్టిన నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంపాదకత్వ బాధ్యతలు నిర్వహించారని వినయ్ కుమార్ చెప్పారు. నైతిక విలువలు, వృత్తిపట్ల అంకిత భావం, పాఠకులకు సులువుగా అర్థమయ్యే రీతిలో రాయడం వంటి లక్షణాలను నేటి జర్నలిస్టులు నేర్చుకోవాలని సలహా ఇచ్చారు. జేబులో రాజీనామా లేఖను పెట్టుకుని ఎంసీ... నెహ్రూతో మాట్లాడేవారని, పత్రికా స్వేచ్ఛంటే యజమానుల స్వేచ్ఛ కాదని, వార్తలు స్వేచ్ఛగా రాసేందుకు జర్నలిస్టులకు ఉండాల్సిన స్వేచ్ఛ అని మానికొండ వాదించేవారని చెప్పారు. నేటి పత్రికా యాజమాన్యాలు ప్రభుత్వాలకు పూర్తిగా సరెండర్ అయి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి జర్నలిస్టులు మరోసారి ఉద్యమించి తమకున్న హక్కుల్ని కాపాడుకోవాలన్నారు. మరో సినియర్ జర్నలిస్టు నందిరాజు రాధాకృష్ణ మాట్లాడుతూ అన్ని యూనియన్లు ఐక్యంగా పోరాడాల్సిన సమయం వచ్చిందని, అందుకు ఎంసీని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. వి.గోపీచంద్ మాట్లాడుతూ..ఎంసీ అంటే ఎవరో గుప్పెడు మందికి కూడా తెలియని స్థితిలో నేటి జర్నలిస్టులు ఉన్నారని, భావి తరాలకు మానికొండ చలపతిరావు చేసిన సేవలు తెలియాలంటే ఆయన పేరిట ప్రతి ఏటా ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఎంసీ పుస్తకాన్ని ప్రచురించడం వెనుకున్న ఉద్దేశాన్ని మిరియాల వెంకట్రావ్ ఫౌండేషన్ నిర్వాహకుడు పి.రామమోహన్ వివరించారు. లబ్ధప్రతిష్టులైన ఎంసీ లాంటి జర్నలిస్టుల పేరిట ఎటువంటి కార్యక్రమం నిర్వహించినా సహకరించేందుకు హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఎల్లవేళలా సహకరిస్తుందని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్.వేణుగోపాల్ వివరించారు. సభా హక్కుల పేరిట పత్రికా స్వేచ్ఛను హరించేందుకు వీలు లేదని గళమెత్తిన వాడు ఎంసీ అని టైమ్స్ ఆఫ్ ఇండియా లీగల్ ఎడిటర్ ఎం.సాగర్ కుమార్ అన్నారు. పాశం యాదగిరి మాట్లాడుతూ ఎంసీని కొలవడానికి లేదా తూయడానికి ఎవరి వద్దా తూనిక రాళ్లు లేవని, నెహ్రూను మించిన వాడు ఎంసీ అని కొనియాడారు. పుస్తక రచయిత అమరయ్య మాట్లాడుతూ ఈ దేశంలో పద్మభూషణ్ లాంటి అవార్డును తిరస్కరించిన ఏకైక జర్నలిస్టు మానికొండ చలపతి రావు అని అన్నారు. విపరీతంగా పుస్తకాలు చదివిన ప్రపంచ ప్రముఖులు ఇద్దరే ఇద్దరని, వారిలో బ్రిటన్ మాజీ ప్రధాని విన్ స్టన్ చర్చిల్ ఒకరు కాగా రెండో వ్యక్తి మన తెలుగువాడు, జర్నలిస్టు ఉద్యమ పితామహుడు మానికొండ చలపతిరావేనని వివరించారు. ఈ పుస్తకాన్ని తీసుకురావడంలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్)రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పుస్తక రచయిత ఆకుల అమరయ్యను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు సభకు స్వాగతం పలికారు. ఎన్ఏజే సెక్రటరీ జనరల్ ఎన్.కొండయ్య సభకు వందన సమర్పణ చేశారు.

# కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా బర్రె రాజ్ కుమార్ నియామకం

- నియామక పత్రాన్ని అందజేసిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి
- జిల్లాలో పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తా
- కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజ్ కుమార్





**ఇబ్రహీంపట్నం, జనవరి 5 (నవభూమి ప్రతినిధి) :** -కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా పెద్ద అంబర్పేట్ మున్సిపలిటీ కుంట్లూర్ కు చెందిన బర్రె రాజ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి చేతుల మీదుగా బర్రె రాజ్ కుమార్ కు ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చల్లా నర్సింహ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు అన్ని విధాల న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు. ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేస్తే తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. పేదల సంక్షేమం,అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ముందు చూపుతో అడుగులు వేస్తున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన కొనసాగుతుందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తాను చాటాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం నూతనంగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన బర్రె రాజ్ కుమార్ మాట్లాడుతూ గతంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ గా, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గా పార్టీకి, ప్రజలకు ఎన్నో రకాల సేవలను అందించానని పేర్కొన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఎంతగానో కృషి చేశానని తెలిపారు. పార్టీ నియమ, నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తానని, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. పార్టీని క్షేత్రస్థాయిలో పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకుంటాన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తానని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్థానని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినందుకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ రెడ్డి, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాబోయో జిహెచ్ఎంసి ఎన్నికల కు సిద్ధంగా ఉండాలి: బిజెపి జిల్లా కన్వీనర్ డా.మల్లారెడ్డి





**కుత్బుల్లాపూర్ - జనవరి 5:(నవభూమి ప్రతినిధి)** దుందిగల్ మున్సిపాలిటీ, పరిధిలోని దుందిగల్ గ్రామ బీజేపీ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో బీజేపీ పార్టీ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఎన్నుకున్న బూత్ కమిటీ అధ్యక్షులను శాలువాలతో సత్కరించారు.కార్యకర్తల సమ్మేళనం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, పార్టీ బలపడటంలో బూత్ కమిటీల ప్రాముఖ్యత ఎంతో ఉందని తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల గురించిన దిశా నిర్ధేశం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఈదులకంటి నర్సింహ, ఆకుల మల్లేష్, మేడల జనార్ధన్ గౌడ్, పిట్ల లక్ష్మణ్, కుమ్మరి సదానందం,బాను గౌడ్, విజయ్, రాజ్ కుమార్, యశ్వంత్, శ్రీధర్, నాగేంద్రబాబు, చెల్కల కిరణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

### పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, జనవరి 5 (నవభూమి ప్రతినిధి) :** చైనా వైరస్ తో పాటు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ 16 వ వార్డు కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆదివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ చైనాలో ప్రబలిన వైరస్ పట్ల ప్రజలెవ్వరూ కూడా ఆందోళన పడోద్దన్నారు. ఈ హెచ్ఎంపి వైరస్ వల్ల సాధారణ ఫ్లూ, జలుబు లక్షణాలు మాత్రమే కనిపిస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ మాస్కు ధరించే అలవాటును కొనసాగించాలన్నారు. పుష్కలంగా నీరు తాగాలని, పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. గతంలో కొవిడ్ పట్ల వ్యవహరించిన విధంగా జాగ్రత్తలు పాటించాలని, ఇంటిని, చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలంతా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తినేటప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కోవాలన్నారు. గోరు వెచ్చని నీళ్ళు తాగలన్నారు. చలికాలం దృష్ట్యా పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. అనారోగ్యానికి గురైన వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ప్రజలంతా చైనా వైరస్ పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చైనా వైరస్ పట్ల నిర్లక్ష్యం వహించోద్దన్నారు. వైరస్ పట్ల జాగ్రత్తగా ఉండాలని వారు సూచించారు.

## మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలి

- మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి కిషన్
- పట్నం మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికుల దీక్ష







**ఇబ్రహీంపట్నం, జనవరి 5 (నవభూమి ప్రతినిధి) :** -ఎన్నికల హామీ మేరకు మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి వేతనాలు పెంచి అమలు చేయాలని మున్సిపల్ ఉద్యోగులు, కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి కిషన్ డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులతో కలిసి దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్లు, అవుట్ సోర్సింగ్ తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని అన్నారు. రెండవ పీఆర్సీలో కనీస వేతనం రూ. 26 వేలుగా నిర్ణయించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ లో ఇస్తున్నట్లుగా రూ. 21 వేల వేతనం అమలు చేయాలని, కేటగిరీల వారిగా వేతనాలు ఇవ్వాలని అన్నారు. ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేసి, ఈఎస్ఐ, పీఎఫ్ లలో జరుగుతున్న అవకతవడలను నివారించాలన్నారు. కార్మికులందరికీ వారాంతపు సెలవులను, లేబర్ డిపార్ట్మెంట్ ప్రతిపాదించిన జాతీయ సెలవులన్నింటిని కార్మికులందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ సిఐటీయూ కన్వీనర్ చింతపట్ల ఎల్లేశ, మున్సిపల్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు పెద్దగారి లక్ష్మయ్య, కార్యదర్శి బండారి యాదయ్య, కప్పాటి రాజు, యాచారం సురేష, ఎట్టి రవీందర్, కార్మికులు యాదయ్య, ఎల్క యాదగిరి, సీహెచ్ వెంకటేష్, ఈ రఘునాథ్, కే లక్ష్మయ్య, గడ్డి కుమార్, సంతోష, రమాదేవి, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు బెడ్ షీట్స్ పండ్లు పంపిణీ చేసిన డిప్యూటి మెయిల్ దన్ రాజ్ దవ్







**కుత్బుల్లాపూర్ - జనవరి 5:(నవభూమి ప్రతినిధి)**అయ్యప్ప స్వామి దేవాలయం ట్రస్టు ఆధ్వర్యంలో మీనాక్షీ ఓల్డ్ఏహెూమ్స్ లో: పిల్లలకు బేడ్ షిట్స్ పండ్లు పంపిణీ చేసిన డిప్యూటి మెయిల్ దన్ రాజ్ దవ్ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ ట్రస్ట్ సభ్యులు ఉంగరాల శ్రీనివాస్, సతీష్, గురువా రెడ్డి, వీరా రెడ్డి మరియు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ మీనాక్షి ఓల్డ్ ఏజ్ హెూమ్స్ డిజైర్ సొసైటీ పిల్లలకు బేడీషీట్, బిస్కెట్, పండ్లు ఫలహారాలు అందజేసారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ భక్తుల సహకారంతోనే పలు సేవ కార్యక్రమాలు చేయగలతున్నామని, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ పట్టాభి సీతా రామ చంద్ర స్వామి దేవాలయంలో వైభవంగా మార్గాలి ఉత్సవాలు





**కూకట్పల్లి, జనవరి 05, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి లోని శ్రీ పట్టాభి సీతా రామ చంద్ర స్వామి దేవాలయంలో ధనుర్మాస సందర్భంగా మార్గాలి ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉత్సవాలను అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయంలోని గోదాదేవి అమ్మవారికి సారే సమర్పించి పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి శాసనసభ్యులు కృష్ణ రావు సతీమణి లక్ష్మి బాయ్ తో నపాటు వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

## ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు



**కూకట్ పల్లి, జనవరి 05, (నవ భూమి ప్రతినిధి) :** 2025 ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ నివాసంలో ఎమ్మెల్యే గాంధీని కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ కాలనీ వాసులు మార్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజలందరూ గత సంవత్సరాన్ని స్మరించుకుంటూ నూతన సంవత్సరంలోకి అడిగిడుతూ ఈ నూతన సంవత్సరం ఆశలు, ఆశయాలు, విజయాలు చేకూరి, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరారు. మీ జీవితాల్లో కొత్త వెలుగు నింపాలని, మీరు చేయబోయే ప్రతీ కార్యం లో మీకు విజయం సిద్ధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ మీకు మీ కుటుంబసభ్యులకు 2025 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకంక్షాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ కాలనీ వాసులు తిరుపతి రావు, సింహాచలం, బీమరావు, వెంకటేశ్వర్లు, ముత్తయ్య, అప్పారావు, కేశవరావు, రెడ్డి మోహన్,పొలయ్య, వడ్ల చారి, ప్రేమ్ రాజు, రాము, రవి కుమార్, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప సోసైటీపై హైడ్రా పంజా

## 100 ఫీట్ల రోడ్డులో భవనం కూల్చివేత

## అక్రమ నిర్మాణదారుల్లో ఆందోళన

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, జనవరి 5:** హైటెక్ సిటీ ప్రాంతంలోని అయ్యప్ప సొసైటీలో నిర్మిస్తున్న అక్రమ భవనాలపై హైడ్రా పంజా విసిరింది. సుప్రీంకోర్టులో న్యాయపరమైన వివాదంలో కొనసాగుతున్న గురుకుల్ ఘట్కేసర్ భూముల్లో వందలాది అక్రమ అపార్టుమెంట్లు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి. జిహెచ్ఎంసి అధికారులు అప్పుడప్పుడు కూల్చివేతలు చేస్తూ మళ్ళీ గాలికొదిలేయడం పరిపాటిగా మారింది. అయ్యప్ప సొసైటీలో విచ్చలవిడిగా ఆరేడు అంతస్తులు నిర్మిస్తున్న అక్రమ భవనాలపై ఇటీవల హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. 100 ఫీట్ల రోడ్డులో పాలమూరు గ్రిల్ పక్కన ప్లాట్ నెంబర్ 308లోని 500 గజాల స్థలంలో నిర్మించిన ఆరంతస్తుల భవనంపై అనేక ఫిర్యాదులు ఉన్నాయి. తన ప్లాటులో కొంత స్థలం ఆక్రమించాడని పక్క ప్లాట్ యజమాని కోర్టును ఆశ్రయించడంతో వివాదం మొదలైంది. ఓవైపు కోర్టు వివాదం ఉండగానే మరోవైపు వాయువేగంతో భవనం నిర్మించి పెయింట్ వేయడం గమనార్హం. కోర్టు ఆదేశాలతో కూల్చివేతకు ప్రణాళిక సిద్ధం చేసుకున్న హైడ్రా, జిహెచ్ఎంసి అధికారుల బృందం పరిశీలించింది. అక్రమ భవనం కూల్చివేత పనులు రెండు రోజులుగా వాయిదా పడినప్పటికీ ఎట్టకేలకు ఆదివారం మొదలుపెట్టారు. ఉదయం చిన్న హిటాచి యంత్రంతో మొదలుపెట్టిన అధికారులు మధ్యాహ్నం వరకు బాహుబలి యంత్రాన్ని రంగంలోకి దించడంతో కూల్చివేత పనులు వేగవంతమయ్యాయి. హైడ్రా, జిహెచ్ఎంసి డిఆర్ఎఫ్ బృందాలు, మాదాపూర్ పోలీసులు, ట్రాఫిక్ పోలీసుల బందోబస్తు మధ్య సాయంత్రం వరకు కూల్చివేతలు కొనసాగాయి. ఈ అక్రమ భవనం కూల్చివేత మొదలుపెట్టడంతో అయ్యప్ప సొసైటీలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న వందలాది భవనాల యజమానులు, బిల్డర్ల గుండెల్లో రైళు పరిగెడుతున్నాయి. ఈ కూల్చివేతలు ఇక్కడితో ఆగిపోతాయా లేక కొనసాగుతాయా అనే భయాందోళనలు ఎక్కువయ్యాయి. హైడ్రా అధికారులు అయ్యప్ప సొసైటీలోని అక్రమ భవనాల కూల్చివేతలు కొనసాగిస్తారా ఇంతటితోనే నిలిపివేస్తారా వేచి చూడాలి.





# టీఆర్ఎస్ఎంఏ టీచర్ల శిక్షణా కార్యక్రమం జోగులాంబ గద్వాల్ జిల్లా

**జనవరి 5 (నవభూమి ప్రతినిధి) –**టీఆర్ఎస్ఎంఏ (తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్) మరియు వండర్ కిడ్స్ సంయుక్తంగా నిర్వహించిన టీచర్ల శిక్షణా కార్యక్రమం ఈరోజు జోగులాంబ గద్వాల్ జిల్లాలో విజయవంతంగా పూర్తయింది. ఈ కార్యక్రమంలో 650 మందికి పైగా టీచర్లు పాల్గొన్నారు. చిన్నారుల పునాది విద్యను సమర్థవంతంగా బోధించడానికి ప్రగతిశీల పద్ధతులను టీచర్లకు అందించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం.ప్రధానాంశాలు పాల్గొన్నవారు: 650 మందికి పైగా టీచర్లు చురుకుగా పాల్గొన్నారు, ఇది కార్యక్రమ విజయాన్ని చాటింది. లక్ష్యం: టీచర్లను ఆధునిక, విద్యార్థి-కేంద్రిత బోధనా పద్ధతులతో ప్రేరేపించడం, పిల్లల: సాహిత్య, గణిత నైపుణ్యాలను మెరుగుపరచడం. సృజనాత్మకత మరియు భావనాత్మక అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవడం. ఆటల ద్వారా విద్యా పద్ధతులు వినియోగించడం. టీచర్ల స్పందన: టీచర్లు ఈ శిక్షణను ఎంతో ఉపయోగకరంగా భావించారు. కృషి-ఆధారిత, పిల్లల స్నేహపూర్వక బోధన పద్ధతులు తరగతులలో వినియోగించడానికి తమకు గొప్ప మార్గదర్శకత్వం కలిగించిందని అభిప్రాయపడ్డారు. ప్రత్యేక అతిథులు ఈ కార్యక్రమానికి గౌరవనీయ అతిథులు హాజరయ్యారు: మల్లూ వాణి రామనాయుడు దంపతులు, వండర్ కిడ్స్ వ్యవస్థాపకులు. శ్రీ సదుల మధుసూదన్ గారు, టీఆర్ఎస్ఎంఏ రాష్ట్ర అధ్యక్షులు. శ్రీ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు, టీఆర్ఎస్ఎంఏ రాష్ట్ర సలహాదారు మరియు తెలంగాణ గ్రీన్ అంబాసడర్. కార్యక్రమంలో పాల్గొన్నవారు టీఆర్ఎస్ఎంఏ జిల్లా నాయకత్వం: జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఖజాంచి పాఠశాల ప్రతినిధులు: అనేక పాఠశాలల కరస్పాండెంట్లు మరియు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు, విద్యా ప్రమాణాల అభివృద్ధి పట్ల తమ కట్టుబాటును చాటిచెప్పారు. టీచర్ల అభిప్రాయాలు టీచర్లు విద్యార్థి-కేంద్రిత బోధన పద్ధతుల ప్రభావాన్ని అభినందించారు. ఆటలతో బోధన మరియు కార్యకలాపాల ఆధారిత పద్ధతులు పిల్లల అభివృద్ధికి కొత్త మార్గాలను చూపుతాయని పేర్కొన్నారు. ముగింపు ఈ కార్యక్రమం తెలంగాణలో పునాది విద్యా రంగాన్ని మార్పు చేయడంలో టీఆర్ఎస్ఎంఏ చేసిన ప్రగతిశీలమైన ప్రయత్నానికి నిదర్శనం. ఆధునిక సాధనాలు, పద్ధతులతో టీచర్లను సజ్జం చేయడం ద్వారా చిన్నారుల నైపుణ్యాల మెరుగుదల కోసం దీర్ఘకాలిక ప్రణాళికలు రూపుదిద్దుకుంటున్నాయి. చటీఆర్ఎస్ఎంఏ చవండర్‌కిడ్స్ చటీచర్లశిక్షణ చజోగులాంబగద్వాల్ చవిద్యలోఆవిష్కరణ


























## సాయి సంకల్ప్ కాలనీలో మౌలిక వసతులు కల్పించండి : ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన కాలనీవాసులు



**కుత్బుల్లాపూర్ - జనవరి 5:(నవభూమి ప్రతినిధి)**దుండిగల్ మున్సిపాలిటీ పరిధి రెండవ వార్డులోని సాయి సంకల్ప్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కౌన్సిలర్ గోపాల్ రెడ్డి గారితో కలిసి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి సాయి సంకల్ప్ కాలనీలోని రోడ్డు నెంబర్ 6,7,8 వీధులల్లో నిలిచిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులతో పాటు రోడ్ నెంబర్ 4 లో రోడ్డు మంజూరు అయినా ఇంకా పనిలో చేపట్టడం లేదని, అదేవిధంగా వీధి దీపాలు లేకపోవడంతో దొంగల బెడద తీవ్రంగా ఉందని గతంలో కాలనీలో కొన్ని కుటుంబాలు మాత్రమే ఉండేవని, 140 కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పెద్ద వాటర్ ట్యాంకును నిర్మించి నీటి సమస్యను తగ్గించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ.గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్ని డివిజన్లు, మున్సిపాలిటీలలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధారా మహేష్, రాజు గౌడ్, చిరంజీవి, నాగులూరు ప్రవీణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చర్చి నిర్వహణపై తక్షణమే చర్యలు తీసుకోండి...

### నాగార్జున సంక్షేమ సంఘం ప్రతినిధుల డిమాండ్..

**కుషాయిగూడ,జనవరి5,(నవభూమి న్యూస్):** నాగార్జున నగర్ లో అనధికారికంగా ఏర్పాటుచేసిన చర్చి మూలంగా స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నామని ఈ చర్చి నిర్వహణపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివారం స్థానిక కుటుంబాలు నాగార్జున సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి కుషాయిగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. అనధికార చర్చి ఏర్పాటుపై చర్యలు చేపట్టాలని కోరుతూ కుషాయిగూడ స్టేషన్ హౌస్ అధికారి అంజయ్య తో విన్నవించడం జరిగింది. దీనికి వెంటనే సానుకూలంగా స్పందించి అధికారి. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్ అధ్యక్షుడు ఎంపల్లి పద్మా రెడ్డి, నాగార్జున నగర్ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు నామాల కృష్ణ, యావపురం రవి, ఉపాధ్యక్షులు గోపాల్ యాదవ్, ట్రెజరర్ శ్రీకాంత్ రెడ్డి, సిద్ధిక్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణిని దేశవ్యాప్తంగా విస్తరిస్తాం





**హైదరాబాద్, జనవరి 5, నవభూమి ప్రతినిధి.**-సింగరేణిని దేశవ్యాప్తంగా విస్తరిస్తాం సివిల్స్ ఇంటర్వ్యూకు ఎంపికైన వారికి ఆర్థిక సాయం అందించడం గర్వకారణం.. ఇంటర్వ్యూ సమయంలో ఢిల్లీలో వసతి కల్పిస్తాం గత పాలకులు సింగరేణిని వ్యక్తిగత, రాజకీయ అవసరాలకు వాడుకున్నారు... మేము సింగరేణిని ప్రపంచంలోనే నేటి సంస్థగా నిలబెట్టాలనుకుంటున్నాం కార్మికుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రమాదంలో చనిపోయిన కార్మిక కుటుంబానికి కోటి రూపాయలకు పైగా ఉచిత ప్రమాద బీమా అందిస్తున్నాం సింగరేణిలో నిరుపయోగంగా ఉన్న ప్రాంతాల్లో సోలార్, పంపు స్టోరేజ్ ద్వారా గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తాం ప్రపంచవ్యాప్తంగా కాలుష్య రహితంగా విద్యుత్ ఉత్పత్తికి గ్రీన్ పవర్ వైపు వెళ్తున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో బొగ్గుపై ఆధారపడే పరిస్థితి తగ్గి ఆ గనులు మూతపడే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ముందుచూపుతో సింగరేణిని మైనింగ్ రంగాల్లో దేశవ్యాప్తంగా విస్తరించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది

# అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ నాగారం

- నాగారం మున్సిపల్ లో టౌన్ ప్లానింగ్ అధికారుల అక్రమాలకు అంతే లేదా..
- అక్రమ నిర్మాణాలపై చోద్యం చూస్తున్న కమిషనర్
- నాగారం నుంచి రాంపల్లి వెళ్లే సత్యనారాయణ కాలనీ మెయిన్ రోడ్డు లో కమర్షియల్ షెటర్లతో అక్రమ నిర్మాణం..

**మేడ్చల్ జనవరి 05, (నవభూమి న్యూస్):** అక్రమ నిర్మాణాలపై చూసి చూడనట్లుగా చోద్యం చూస్తున్న నాగారం టౌన్ ప్లానింగ్ అధికారులు.. దోచుకున్న వాడికి దోచుకున్నంత మహదేవా... అన్నట్టుగా మారింది నాగారం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు.. నాగారం మున్సిపల్ నుంచి రాంపల్లి వెళ్లే ప్రధాన రహదారి సత్యనారాయణ కాలనీ మెయిన్ రోడ్డులో అక్రమ షెటర్లతోపాటు అనుమతులు లేకుండా చేస్తున్న అక్రమ నిర్మాణాలకు నాగారం టౌన్ ప్లానింగ్ అధికారులు విధులకు ఉదాహరణగా నిలిచింది. నాగారం మున్సిపల్ లో టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణదారులకు అడ్డంగా నిలుస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న తీరు చూస్తుంటే ఔరా అనిపిస్తుంది. ఇందుకు నిదర్శనమే నాగారం పరిధిలోని అక్రమ కమర్షియల్ షెటర్లతో నిర్మాణం చేపడుతున్న తీరు..? ఈ అక్రమ




నిర్మాణానికి స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులు దాసోహం అయ్యారన్న విమర్శలు వస్తున్నాయి. ఇది ఇలా ఉండగా నాగారం మున్సిపల్ పరిధిలో ఇల్లు కట్టాలి అంటే టీఎస్ బి పాస్ అవసరమే లేదా...? ఉన్నది కానీ.. స్థానికంగా ఉన్న అధికారులని మేనేజ్ చేసుకుంటే సరిపోతుందని స్థానిక బిల్డర్లు అంటున్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై నాగారం మున్సిపల్ పరిధిలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ విచారణ చేస్తే సుమారు70 శాతం నిర్మాణాలకు అనుమతులు ఉండవు. కానీ స్థానిక మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు తమ ఇష్టానుసారంగా అక్రమమాలకు పాల్పడుతూ ప్రభుత్వ చట్టాలను సైతం తుంగలో తొక్కేసి అందినకాడికి దండుకుంటూ.. ధనర్జనే ధ్యేయంగా తమ విధులను నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ స్పందించి తమ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై తక్షణమే విచారణ చేపట్టి అక్రమదారులకు బుద్ధి వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### మన్నె సుబ్రహ్మణ్యంకు నివాళి అర్పించిన

# సీఎం రేవంత్‌రెడ్డి వేం నరేందర్ రెడ్డి



**కాప్రా, జనవరి 5, (నవభూమి న్యూస్):** ప్రముఖ పారిశ్రామికవేత్త, సమాజ సేవకుడు ఇటీవల కాలం చేసిన మన్నె సుబ్రహ్మణ్యంకు ఆదివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,వేం నరేందర్ రెడ్డి లు ఘననివాళులు అర్పించారు. మన్నె సుబ్రహ్మణ్యం పెద్ద కర్మ చర్లపల్లిలోని శ్రీ కృష్ణ కన్వెన్షన్ లో నిర్వహించిన పెద్ద కర్మకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై మన్నె సుబ్రహ్మణ్యం చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి వెంట ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి తో కలిసి మన్నె సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బొంతు రాంమోహన్,మాజీ ఏమ్మెల్యే సుదీర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి,మేడ్చెల్ ఇంచార్జి వజ్రేష్ యాదవ్,కందికంటి అశోక్ గౌడ్,చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి,సీత రామ్ రెడ్డి,టి జి కే మూర్తి,పావని రెడ్డి,ఆకారపు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లల ఆలనా పాలనకు కిడ్స్ ప్రీ స్కూల్స్ దోహదం



**నాగారం,జనవరి 5,(నవభూమి న్యూస్):** కిడ్స్ ప్రీ స్కూల్స్ పై రోజు రోజుకు ఆదరణ పెరుగుతోందని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం ఎస్వీ నగర్ లో పోస్టర్ కిడ్స్ ప్రీస్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా చైర్మన్ చంద్రారెడ్డి హాజరై కిడ్స్ ప్రీ స్కూల్స్ ను జ్యోతి ప్రజ్వలనతో పారంభించారు. అనంతరం చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఐటీ ఉద్యోగ రంగాలు రోజు రోజుకు అభివృద్ధి చెందుతూ ఉండడంతో ప్రతి ఇంట్లో భార్యాభర్తలు ఉద్యోగాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఆలనా పాలనతో పాటు చదువులపై ఆసక్తి కల్పించే ప్రీ కిడ్స్ స్కూల్స్ పై దృష్టి సారిస్తున్నారని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అందరికీ అందుబాటులో ఎస్వీ నగర్ లో పోస్టర్ కిడ్స్ ప్రీ స్కూల్ అన్ని హంగులతో అత్యాధునిక సౌకర్యాలు ఏర్పాటుచేసిన నిర్వాహకులు లేఖ నాయర్, లతికా నాయర్లను అభినందించారు. అలాగే స్కూల్ నిర్వాహకులు లేఖ నాయర్,లతికా నాయర్ లు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ప్రమాణాలతో,అనుభవం కలిగిన కేర్ టేకర్లు,బోధన సిబ్బందితో పోస్టర్ కిడ్స్ ప్రీస్కూల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్,కౌన్సిలర్స్ కౌకుట్ల కృష్ణారెడ్డి,బిజ్జ శ్రీనివాస్ గౌడ్,కౌకుంట్ల అనంతరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాగారం అధ్యక్షులు తేళ్ల శ్రీధర్,వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్,బిజెపి ఉపాధ్యక్షులు ఓల్లాల శ్రీనివాస్ గౌడ్,రవీందర్ రెడ్డి,బిజెపి నాయకులు షాజీ నాయర్,భువనేంద్రన్ నాయర్,స్థానిక నాయకులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.